## కడప మేయర్ తొలగింపుపై హైకోర్టు స్టే..

కడప కార్పొరేషన్, మే 29 ప్రభాతవార్త:



కడప మేయర్ తొలగింపుపై హైకోర్టు స్టే ఇచ్చిందని, సింగిల్ జడ్జ్ తీర్పును హైకోర్టు ధర్మాసనం నిలుపుదల చేసిందని డిప్యూటీ మేయర్ బండి నిత్యానందరెడ్డి, వైసిపి కార్పొరేటర్ లు కె.బాబు, రామలక్ష్మారెడ్డి, లక్ష్మయ్య, వైసిపి నాయకులు పులి సునీల్ కుమార్, బసవరాజు, సుబ్బరాయుడు, సిహెచ్ వినోద్ కుమార్, పసుపులేటి సాయి దత్త, రామచంద్రయ్య, లు పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం కడప అప్సర సర్కిల్లో మేయర్ సురేష్ బాబుతో తో కలిసి మిఠాయిలు తినిపించుకున్నారు. న్యాయ వ్యవస్థ పై పూర్తి నమ్మకం ఉందిని కడప మేయర్ సురేష్ బాబు అన్నారు. నేను ఏ తప్పు చేయలేదు అని న్యాయమే గెలుస్తుందని చెప్పారు. కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి చేసిన కుట్రలు బట్టబయలు అయ్యాయని, ఆమె చేసిన కుయుక్తులు ఫలించలేదన్నారు. న్యాయస్థానం సరైన తీర్పు ఇవ్వడం సంతోషకరం అన్నారు.




# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త



శుక్రవారం 30 మే 2025




మహానాడు బహిరంగ సభ వేదికలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు తోట మహేశ్వరరెడ్డి

### అహంకారంతో విర్రవీగిన వారికి కడప ప్రజలు

# సరైన తీర్పునిచ్చారు...



- -దేవుని కడపను అభివృద్ధి చేస్తాము
- -వచ్చే ఎన్నికల్లో కడపలో 10కి 10 సీట్లు గెలుస్తాం
- -జూన్ 12 లోపు ఉక్కు పరిశ్రమ పనులు ప్రారంభిస్తాం
- -జూన్ నెలలో మెగా డిఎస్‌సి
- -వైసీపీ అడ్రస్ గల్లంత్ మహానాడు ముగింపు సభలో సిఎం చంద్రబాబు



కడప మే 29 ప్రభాతవార్త బ్యూరో:

అహంకారంతో విర్రవీగిన వారికి గత ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని వచ్చే ఎన్నికల్లో 10 కి 10 స్థానాలు గెలుద్దామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధీమా వ్యక్తం చేశారు. రాయలసీమలో వైసీపీకి కేవలం 7 సీట్లు రాగా మిగిలిన వాటిని తామే దక్కించుకొని రికార్డు సృష్టించామని అన్నారు. కడపలో గురువారం మహానాడు ముగింపు సభలో చంద్రబాబు మాట్లాడుతూ కడపలో అసంపూర్తిగా ఉన్న హజ్ హౌస్‌ను పూర్తి చేసి కడప నీటి సమస్య పరిష్కరిస్తామని హామి ఇచ్చారు. పవిత్ర పుణ్యక్షేత్ర మైన దేవుని కడపను అభివృద్ధి చేసి బుగ్గవంక పనులు పూర్తి చేస్తామన్నారు. గండికోటలో శ్రీకృష్ణదేవరాయలు విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఎన్ని ఇబ్బందులు ఉన్న రాష్ట్రాన్నిఅభివృద్ధి వైపు తీసుకెళుతున్నామని చెప్పారు. సీమ అభివృద్ధికి తమ వద్ద పక్కా ప్రణాళికతో ముందుకు వెళుతున్నామని ఇందులో భాగంగానే కర్నూలులో హైకోర్టు బెంచి ఏర్పాటు చేసి, కడపలో ఉక్కు పరిశ్రమ నెలకొల్పి హార్టికల్చర్ హబ్‌గా మార్చి అన్ని విధాల అభివృద్ధి చెస్తామని హామి ఇచ్చారు. పది రోజుల్లో ఉక్కు పరిశ్రమ పనులు ప్రారంభిస్తామని మొదటి దశలో రూ 4500 కోట్లతో పనులు పూర్తి చేస్తామని తద్వార మూడు వేల మందికి ఉద్యోగ అవకాశాలు దక్కుతాయని పేర్కొన్నారు. ఎన్టీఆర్ ముందు చూపుతోనే ఇక్కడ త్రాగునీటి ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారని తమ హయాంలోనే ప్రాజెక్టులన్నీ పూర్తి చేశామని పోలవరం, బనకచర్ల ప్రాజెక్టు పూర్తి చేసి సీమలోని ప్రతి ఎకరాకు సాగు నీరు అందిస్తామని స్పష్టం చేశారు. 2027 డిసెంబర్ నాటికి పోలవరం పూర్తి చేస్తామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి 30 సంవత్సరాలు వెనక్కి పోయిందని తాము గెలిచి ఉంటే రాష్ట్రానికి ఇలాంటి పరిస్థితి వచ్చేది కాదని అభిప్రాయపడ్డారు. అభివృద్ధి అనేది వైకుంఠపాలి కాకూడదని అన్నారు. జగన్ పాలనలో కార్యకర్తలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని వారికి అండగా ఉంటామని వారి సంక్షేమానికి కట్టుబడి ఉన్నామన్నారు. ల్యాండ్ టైటిల్ యాక్టు తీసుకొచ్చి వైసీపీ నేతలు భూ దందాలకు పాల్పడ్డారని తాము అధికారంలోకి వచ్చాక చట్టాన్ని రద్దు చేశామని వచ్చే మహానాడు నాటికి భూ సమస్యలకు పూర్తిగా పరిష్కారం చూపుతామని హామి ఇచ్చారు. ఉగ్రవాదం అనేది చాలా ప్రమాదకరం అని ఆర్థిక ఉగ్రవాదులు అంతకంటే ప్రమాదం అని దీని వలన నష్టపోతామని సిఎం తెలిపారు. మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడారని జగన్‌పై నిప్పులు చెరిగారు. అన్న క్యాంటిన్‌లను మూయించి పేదల పొట్టకొట్టిన వ్యక్తి మనకు అవసరమా అని ప్రశ్నించారు. ఉద్యోగులను అవమానాలకు గురిచేసి వారి పిఎఫ్ డబ్బులను కూడా ఇతర అవసరాలకు మళ్లించాడని ధ్వజమెత్తారు. అటవీ భూములు ఆక్రమించడంతో పాటు ల్యాండ్, శ్యాండ్, మైన్స్‌ను దోచేశారని ఓబులాపురం ఘనులను దోచిన మాఫియా జైలులో ఉందని తెలిపారు. ఎన్నో సమస్యలు ఉన్న ధైర్యంగా ముందుకెళుతున్నామని విధ్వంసం అయిన రాష్ట్రాన్ని నిలబెట్టి అభివృద్ధి సంక్షేమం సంపద దృష్టిపైనే దృష్టి పెట్టానని స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని పునర్నిర్మించేందుకు జనసేన, బిజేపీ కూటమి ఏర్పాటు చేసి ముందుకెళుతున్నామని పాలన ఎలా ఉండాలో చెప్పిన కేస్ స్టడి తమ పార్టీది అయితే, పార్టీ ఎలా ఉండకూడదో అన్నదానికి ఉదాహారణ వైసీపీ ఒక కేస్ స్టడి అని తెలిపారు. డ్రగ్స్, గంజాయి అమ్మడి ఆడబిడ్డలపై అఘాయిత్యాకు పాల్పడితే ఖబద్దార్ అని హెచ్చరించారు. అహంకారంతో విర్రవీగిన వారికి గత ఎన్నికల్లో ప్రజలు సరైన తీర్పు ఇచ్చారని ఎద్దేవ చేశారు. అందు వల్లనే 94 శాతం స్ట్రైక్ రేట్, 57 శాతం ఓటు షేర్‌తో విజయం సాధించామన్నారు. బీసీలు పార్టీకి వెన్నుముఖగా ఉన్నారని వారి అభివృద్ధికి పెద్దపీఠ వేస్తున్నట్లు తెలిపారు. పి4 విధానం ద్వారా పేదల అభ్యున్నతికి కృషి చేస్తున్నామని 2029 నాటికి జీవో పాలసి ద్వారా అందరికి ఇండ్లు నిర్మించి అన్ని అవసరాలు తీరుస్తామని హామి ఇచ్చారు. యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పనే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని అమరావతిలో క్వాంటం వ్యాలి, వైజాక్‌లో గూగుల్, టిసిఎస్, బిహెచ్ఈఎల్, ఎన్టీపిసి వంటి ప్రతిష్టాత్మకమైన కంపెనీలు రాబోతున్నాయని వాటి ద్వారా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. యువ శక్తికి అవకాశం ఇస్తే అబ్బుతాలు చేస్తారని నమ్ముతున్నట్లు సిఎం చెప్పారు. 2047 నాటికి వికసిత్ భారత్ నరేంద్రమోడి ద్వారా సాధ్యం అవుతుందన్నారు. ఈ సందర్భంగా కడప జిల్లాకు వరాలు కురిపించారు.మహానాడు విజయవంతం కావడం వలన సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రులు పెమ్మసారి చంద్రశేఖర్, రామ్‌మోహన్ నాయుడు, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎం. శ్రీనివాసులు, మంత్రులు అనిత, రామ్‌ప్రసాదరెడ్డి, అచ్చం నాయుడు, బిసి జనార్ధన్‌రెడ్డి, సవితమ్మ, టీజీ భరత్, నారాయణ, అనగాని సత్యప్రసాద్, ఎంపిలు, ఎమ్మెల్యేలు, పలువురు నామినేటేడ్ చైర్మెన్‌లు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







## శభాష్ రాజు ... చమర్తికి నారా లోకేష్ కితాబు



జగన్మోహన్ రాజును అభినందిస్తున్న నారా లోకేష్



భోజనం వడ్డిస్తున్న జగన్మోహన్ రాజు



జనంతో తరలి వెళ్తున్న జగన్మోహన్ రాజు

రాజంపేట అర్బన్, మే 29 ప్రభాతవార్త

మహానాడును విజయవంతం చేయడం పై అంకితభావంతో కృషి చేసిన అన్నమయ్య జిల్లా పార్టీ అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజును రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ అభినందించారు. గురువారం కడపలో జరిగిన మహానాడు బహిరంగ సభ వేదికపై జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కి చమర్తి ఎదురు పడగా శభాష్ రాజు బాగా కష్టపడ్డారు, మహానాడు విజయవంతం చేయడంలో మంచి కృషి చేశారూ అంటూ చిరునవ్వుతో యువనేత జగన్ రాజు ను పలకరించారు. ఉదయం చమర్తి ఆధ్వర్యంలో భారీగా పసుపుదళం కదిలింది. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి ఫ్లై ఓవర్ మీదుగా పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ పతాకాలతో ఊరేగింపుగా ఓపెన్ టాప్ జీపులో పార్టీ నాయకులతో కలిసి ఆయన మహానాడుకు తరలి వెళ్లారు.రాజంపేట నియోజకవర్గం నుండి ప్రతి మండలంలో తెలుగు తమ్ముళ్లు కదం తొక్కారు. చమర్తి జగన్ మోహన్ రాజు వెంట వేలాదిమంది నాయకులు కార్యకర్తలు బయలుదేరి వెళ్లారు. మాధవరం వద్ద 70,000 మందికి భోజనం వసతి ఏర్పాట్లు స్వయంగా జగన్మోహన్ రాజు చేశారు. దాదాపు నియోజకవర్గ వ్యాప్తంగా 1400 వాహనాలు బస్సులు, కార్లు, ఆటోలు, మరియు ఇతర సొంత వాహనాలలో నాయకులు, కార్యకర్తలు చమర్తి ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభకు పయనమయ్యారు. రాజంపేట నియోజకవర్గ పరిధిలోని రాజంపేట పట్టణం, రాజంపేట రూరల్, నందలూరు, ఒంటిమిట్ట, సిద్ధవటం సుండుపల్లి, వీరబల్లి, మండలాల నుండి కడప తిరుపతి జాతీయ రహదారిలో జగన్ మోహన్ రాజు ఆధ్వర్యంలో పసుపుదళం భారీగా కదిలింది. అలాగే సుండుపల్లి, వీరబల్లి మండలాల నుండి రాయచోటి మీదుగా బహిరంగ సభకు తెలుగు తమ్ముళ్లు బయలుదేరారు. రాజంపేట క్రీడా మైదానం నుండి జెండా ఊపి వాహనాలను రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్, రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జండా ఊపి ముందుకు కదిలించారు. ఈ సందర్భంగా చమర్తి జగన్మోహన్ రాజు మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా కడపలో నిర్వహిస్తున్న మహానాడు చివరి రోజు జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు వేలాదిగా నాయకులు కార్యకర్తలు తరలి వచ్చారని, పసుపు పండుగను విజయవంతం చేసుకునేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయడం చాలా ఆనందంగా ఉందని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి సారథ్యంలో మహానాడు తో పాటు భవిష్యత్తులో జరిగే ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు, కృషి చేస్తామని, అంచనాలకు మించి బహిరంగ సభకు హాజరవుతున్న తెలుగు తమ్ముళ్లకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. నారా లోకేష్ మహానాడు జయప్రదం చేసినందుకు అభినందించడం ఎంతో ఆనందంగా ఉందని జగన్మోహన్ రాజు అన్నారు. ఆయన వెంట పార్టీ నాయకులు దొంతం శివప్రసాద్, తమ సంఘం జిల్లా అధ్యక్షుడు శివన్నారాయణ చౌదరి, సుబ్రహ్మణ్యం నాయుడు, టెక్సమో మల్లికార్జున నాయుడు, గన్నె సుబ్బనరసయ్య నాయుడు, మేక నరసింహ మహానాడుకు తరలి వెళ్లే ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.



మహానాడు సక్సెస్ కావడంతో విక్టరీ సంకేతం చూపుతున్న చంద్రబాబు నాయుడు జగన్మోహన్ రాజు, జిల్లాలోని పార్టీ నాయకులు

## టీడీపీకి రూ.20 లక్షల ఫండ్ ఇచ్చిన రితేష్ రెడ్డి



బద్వేలు, మే 29, ప్రభాతవార్త :

జిల్లాలో మూడు రోజులపాటు జరిగిన మహానాడు కార్య క్రమంలో గురువారం చివరిరోజు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగం అనంతరం మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, బద్వేలు టీడీపీ ఇన్చార్జి రితేష్ రెడ్డిలు కలిశారు. తెలుగుదేశం పార్టీకి రూ.20 లక్షల ఫండ్ ను చెక్కు రూపంలో ముఖ్యమంత్రికి అందిచారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారాలోకేష్ లు విజయమ్మ, రితేష్ రెడ్డి లను అభినందించారు. అలాగే మహ నాడుకు బద్వేలు ప్రాంతం నుంచి భారీ ఎత్తున ప్రజలను తరలించేందుకు కృషి చేయడం పట్ల పార్టీ తరపున అభినందనలు తెలిపినట్లు సమాచారం. బద్వేలు, ఇతర ప్రాంతాల నుంచి వచ్చే నాయకులు, కార్యకర్తలకు తగిన ఏర్పాట్లు చేయడం పట్ల పార్టీ సంతోషం వ్యక్తం చేసి నట్లు తెలిసింది. పార్టీకి వెన్నంటూ ఉండి అహర్నిషలు శ్రమిస్తూ, కార్యకర్తలకు అండగా ఉండి కష్టపడి పనిచేసిన రితేష్ రెడ్డి నీ మహనాడు వేదికగా పెద్ద ఎత్తున గుర్తించినట్లు తెలుస్తోంది. మంత్రి నారాలోకేష్ తో మాట్లాడిన అనంతరం ఈ ఫండ్ వారికి అందించారు.

## నమ్మకానికి విశ్వాసానికి ప్రతీక సీఎం చంద్రబాబు..

### రాష్ట్ర మంత్రి రాంప్రసాద్ రెడ్డి..

కడప కార్పొరేషన్ మే 29 ప్రభాతవార్త:



గత ఐదేళ్ల వైసిపి పాలనకు ఇప్పుడున్న టిడిపి పాలనకు చాలా వ్యత్యాసం ఉందని, వైయస్ జగన్ రెడ్డి ప్రజలకు ఎటువంటి మేలు చేయలేదని, రాష్ట్రాన్ని అస్తవ్యస్తం చేశారని మంత్రి రాంప్రసాద్ రెడ్డి విమర్శించారు. సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నారని కొనియాడారు. గురువారం కడప గడపలో మహానాడు బహిరంగ సభా వేదిక నుంచి మంత్రి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడారు. జగన్ పాలనలో కడప జిల్లాలో టిడిపి నాయకులపై, కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించారన్నారు. వైకాపా నాయకులు హత్యా రాజకీయాలతో పాటుగా యదేచ్ఛగా భూములను కబ్జాలు చేసి, అమాయకుల నుంచి భూములను లాక్కున్నారని ఆరోపించారు. వైయస్సార్ కుటుంబం ఇతర నాయకులు ఎవరిని ప్రోత్సహించిన పాపాన పోలేదని, పొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజులు రెడ్డి, జమ్మలమడుగు దేవగుడి కుటుంబం, రాయచోటి నుంచి మా కుటుంబం వైయస్సార్ కుటుంబంతో కలిసి రాజకీయాల్లో పని చేసినప్పటికీ..మాకు ఎటువంటి ఎదుగుదల లేదని, ప్రోత్సహించలేదని మండిపడ్డారు. అదే టిడిపిలో చేరినప్పటి నుంచి మాకు మేలు జరుగుతుందని సంతోషాన్ని వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ నమ్మకానికి విశ్వాసానికి పాత్రులని కొనియాడారు. రాయలసీమలోనే కాకుండా కడప జిల్లాలో కూడా సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడు కే దక్కుతుందన్నారు.

## విజనరీ లీడర్ సీఎం చంద్రబాబు..



కడప కార్పొరేషన్, మే29 ప్రభాతవార్త:
నాడు పసుపు చొక్కా వేసుకున్నారని కేసులు పెట్టి బెదిరించిన నేపథ్యం నుంచి ఈ రోజు ధైర్యంగా పసుపు చొక్కా వేసుకుని, పసుపు టోపీ, జెండా పట్టుకొని కడప గడ్డపై కదం తొక్కిన ప్రతి కార్యకర్తకు శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నానని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. బుధవారం కడప మహానాడు బహిరంగ సభలో ఆమె మాట్లాడుతూ మండుటెండను సైతం లెక్క చేయకుండా రాష్ట్ర నలుమూలల నుంచి లక్షలాదిగా పార్టీ శ్రేణులు తరలి వచ్చాయన్నారు. కడపలో మహానాడు నిర్వహిస్తున్నామంటే చాలా మంది ఆశ్చర్యపోయారు. కడప తెలుగు దేశం కంచుకోట అని ఇప్పటికే ప్రజలు నిరూపించారు. కడపలో ఇప్పటి వరకు మహానాడు నిర్వహించలేదు. ఈసారి నిర్వహిద్దామని సీఎం చంద్రబాబు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ కంకణం కట్టుకొని ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సాధారణంగా ఎవరైనా సీఎం అయితే వచ్చే ఐదేళ్ల గురించి, రాబోయే ఎలక్షన్ల గురించి ఆలోచిస్తారు. అలాంటి వారిని పొలిటికల్ లీడర్ అంటారు. కానీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, భవిష్యత్ గురించి 20 ఏళ్ల తర్వాత ఏం జరగబోతోందో ఆలోచించే వారిని విజనరీ లీడర్ అంటారు. ఆ విజనరీ లీడరే మన సీఎం చంద్రబాబు. 75 ఏళ్ల వయసు, 40 ఏళ్ల రాజకీయ అనుభవం.. ఈ రెండూ మేళవించుకొని 2047నాటికి ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రస్థానంలో ఉండాలని చంద్రబాబు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. గత ఐదేళ్లలో రాష్ట్రంలో వ్యవస్థలన్నీ నిర్వీర్యమైపోయి.. ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లేక యువత తప్పుదారి పట్టారు. అలాంటి యువతను మళ్ళీ గాడిలో పెట్టేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. అని హోంమంత్రి అనిత తెలిపారు.

## గండికోటను అద్భుత పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతాం



జమ్మలమడుగు, మే 29, ప్రభాతవార్త:
గండికోటను ఒక అద్భుతమైన పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గండికోటను సుమారు రూ.78 కోట్ల పర్యాటక శాఖ నిధులను కేటాయించామని గ్రామీణాభివృద్ధి కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డా.పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు. ముందుగా ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, జమ్మలమడుగు ప్రాంతాలకు, గండికోట స్థానికులకు కృతజ్ఞతలు అన్నారు. శ్రీకృష్ణదేవరాయల హయాంలో భారతదేశం మొత్తంపై దండయాత్రలు జరిగినా గండికోటను మాత్రం శత్రువులు ఛేదించలేకపోయారన్నారు. శత్రువులు కోట లోపల అడుగు పెట్టడానికి వీలు లేకుండా అద్భుతమైన ఆర్కిటెక్చర్‌తో ఈ కట్టడాలను నిర్మించారన్నారు. ఇంతటి ఘన చరిత్ర, మన భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. నాతో పాటు ఎన్నారై టీడీపీ సీనియర్ నాయకులు కోగంటి జయరాం కూడా ఉన్నారు. ఈ ప్రాంతం మా పూర్వీకులకు చెందినది కాబట్టి అధికారంలోకి వచ్చిన 3 నెలల్లోనే ఈ ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేశామన్నారు. కేంద్ర టూరిజం శాఖ మంత్రితో మాట్లాడి సుమారు రూ.78 కోట్ల నిధులను గండికోట అభివృద్ధి కోసం కేటాయింపు చేసుకున్నామన్నారు. కాంట్రాక్టు టెండర్లని తుది దశలో ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. ఎమ్మెల్యే కూడా చొరవ చూపి పనులు త్వరగా పూర్తయ్యేలా చేస్తామని భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శ్రీకృష్ణదేవరాయలు వంద అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. కూటమి ప్రభుత్వం రాయలసీమ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ అభివృద్ధికి సహకరిస్తుందనడానికి ఇదే నిదర్శనమన్నారు. జగన్ అయిదేళ్లు సీఎంగా ఉండి ఈ ప్రాంతానికి అసలు ఏం చేశారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ, బీజేపీ, జనసేన నా యకులు పాల్గొన్నారు.

## మహానాడుకు జండా ఊపి బస్సులను ప్రారంభించిన ప్రసాద్ రెడ్డి



బద్వేలు అర్బన్, మే 29, ప్రభాతవార్త
మహానాడు కార్యక్రమం మూడవ రోజు సందర్భంగా గోపవరం మండలం టిడిపి నాయకులు వద్దిబోయిన ప్రసాద్ రెడ్డి జెండా ఊపి బస్సులు ప్రారంభించారు. ఈయనతో పాటు యువ నాయకుడు డైనమిక్ లీడర్ సాయికిరణ్ రెడ్డి , గోపవరం మండలం అధ్యక్షులు సుధాకర్ రెడ్డి , రామానాయుడు గారు నిమ్మకాయల గోపాల్ రెడ్డి ,టిడిపి నాయకులు సుధాకర్ రెడ్డి కొమ్మురాజు శ్రీనివాసులు పాల్గొన్నారు

## మహానాడుకు భారీగా తరలిన నాయకులు



దువ్వూరు, మే 29, ప్రభాతవార్త:
కడపలో తెలుగుదేశం పార్టీ గురువారం నిర్వహించిన మహానాడు బహిరంగ సభకు దువ్వూరు మండలం నుండి భారీ సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివెళ్లారు. మండల కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణా రెడ్డి, సంజీవ రెడ్డి, శేశయ్య, రాంబాబు, ఉశేన్ సాహెబ్, నాగరాజు తదితర నాయకత్వంతో పార్టీ కార్యకర్తలు బహిరంగ సభకు తరలి వెళ్లారు. ప్రతి గ్రామం నుండి కూడ ప్రైవేటు, ఆర్టీసి బస్సులు కేటాయించారు. మహానాడు బహిరంగ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగం తమకు ఎంతో ఆకట్టుకుందని భవిష్యత్తులో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తాడని పేర్కొన్నారు.

## దేవదాయశాఖమంత్రిని కలిసిన ఫిట్ పర్సన్

బ్రహ్మంగారిమఠం మే 29 ప్రభాతవార్త:
రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవస్థానం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ కలిశారు, మంత్రిని శేష వస్త్రాలతో సన్మానించి స్వామి వారి ప్రసాదాలు, శ్రీవీరబ్రహ్మేంద్ర స్వామి ఫోటోనువారికిఅందజేయడం జరిగినది. నూతనంగానిర్మించిన కళ్యాణ మంటపం, షాపింగ్ కాంప్లెక్స్ , పెద్ద ఎల్ ఈ డి



లైట్లు,పోలేరమ్మగుడి దగ్గర ఫ్లోరింగ్, కొత్త గా నిర్మాణం లో వున్న పోలేరమ్మగుడి దగ్గర స్నానపు గదులు, మరుగుదొడ్లు, నిర్మాణం లో వున్నాయని, పూర్వపు మఠాధిపతి ఇంటి వెనుక వున్నటువంటి పాత మరుగుదొడ్లను పూర్తి తొలగించామని స్వామి ఆలయం చుట్టూ ప్రకారం నిర్మించామని, మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తో పిట్ పర్సన్ శంకర్ బాలాజీ తెలిపారు, మంత్రిని బ్రహ్మం గారి దర్శనానికి వచ్చి జరిగిన, జరగబోయే పనులను చూడాలని మంత్రి గారిని పిట్ పర్సన్ కోరడమైనది. మంత్రి తప్పకుండా వస్తానని పిట్ పర్సన్ తో చెప్పారు.

## అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణం కోసం ఫలించిన చమర్తి కృషి

రాజంపేట అర్బన్, మే 29, ప్రభాతవార్త:
అన్నమయ్య ప్రాజెక్టును పునర్నిర్మిస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. మహానాడు లో జిల్లాకు సంబంధించి సీఎం చేసిన విధాన ప్రకటనలో కీలకమైనది మొదటిది. జూన్ 12న కడప ఉక్కు పరిశ్రమ ప్రారంభోత్సవం కాగా రెండవది అన్నమయ్య ప్రాజెక్టును పునర్నిర్మించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని సీఎం ప్రకటించారు. కాగా పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు నియోజిక వర్గాలలో నిర్వహించిన మినీ మహానాడులో ప్రధాన సమస్యలపై తీర్మాణం చేసి మహానాడుకు నివేదించాలని ఆదేశించారు. ఈ మేరకు రాజంపేటలో నిర్వహించిన మినీ మహానాడులో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామనాయుడు దృష్టికి అన్నమయ్య ప్రాజెక్టును పునర్నిర్మించాలని తీర్మాణం చేసి ఆ విశయాన్ని ఆయనకు వివరించారు. రైతులు పడుతున్న కష్టాలను మంత్రికి తెలియజేశారు. అప్పుడే మహానాడు వేదిక పైనే మంత్రి నిమ్మల రామానాయుడు అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మిస్తామని ప్రకటన కూడ చేశారు. అదేవిధంగా తాజాగా మహానాడు ముగింపు వేడుకల్లో ముఖ్యమంత్రి కూడ అన్నమయ్య ప్రాజెక్టు నిర్మాణం చేపడతానని ప్రకటించడంతో నియోజికవర్గంలోని రైతాంగంలో హర్షం వ్యక్తం అవుతుంది. త్వరలోనే ప్రాజెక్టు పనుల్లో కదలిక వచ్చే సంకతాలు కనిపిస్తున్నాయన్నారు. సీఎం ప్రకటనపై జగన్‌మోహన్ రాజు హర్షం వ్యక్తం చేశారు. మహానాడు వేదికపై జగన్‌మోహన్ రాజు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో మూడవ తరం నేతగా యువనేత నారా లోకేష్ మహానాడులో తీర్మానించిన 6శాసనాలు రాష్ట్రానికి దిక్సూచిగా మారనున్నాయని పేర్కొన్నారు. యువగళం స్ఫూర్తితో ప్రజల నాడీ పట్టిన భావి నేతగా లోకేష్ ఈ శాసనాలను అమలు చేసేందుకు ప్రకటించడం సంతోషకరమైన విశయం అన్నారు. వైకాపా హయాంలో టీడీపీ శ్రేణుల పట్ల అరాచకాలకు పాల్పడితే నేనున్నానంటూ నారా లోకేష్ యువగళం పాదయాత్ర చేసి అధికార మదంతో ఉన్న జగన్ సర్కార్‌ను కూల్చేంతవరకు నిద్రపోకుండా కృషి చేశారన్నారు. తెలుగుదేశం పార్టీలో సామాన్యులకు కూడ అవకాశం లభిస్తుందనేందుకు తానే ఉ



దాహరణ అన్నారు. మహానాడుల్లో అందరితో పాటు కార్యకర్తగా పాల్గొన్న తనకు పార్టీ అన్నమయ్య జిల్లా అధ్యక్షునిగా అవకాశం ఇచ్చి ఇక్కడే మాట్లాడే అదృష్టం కల్పించారంటే పార్టీకి పనిచేసే వారి పట్ల ఎంత మంచి ఉద్దేశం ఉంటుందో స్పష్టం అవుతుందన్నారు. అందుకే పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీలో కార్యకర్తలే సుప్రీం అని ప్రకటించారని హర్షధ్వానాల మధ్య జగన్‌మోహన్ రాజు పేర్కొన్నారు.

## వైసీపీ శ్రేణులకు రాచమల్లు ఒక ధైర్యం అయితే జగన్ కు ఒక నమ్మకం

ప్రొద్దుటూరు మే 29 ప్రభాతవార్త
నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు రాచమల్లు ఒక ధైర్యం అయితే మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఒక నమ్మకం అని వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే రాచనాల్లో శివప్రసాద్ రెడ్డి అన్నారు. గురువారం తన నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ టిడిపి మాజీ ఇంచార్జ్ జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి మీడియా ద్వారా చేసిన వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు. మహానాడు సందర్భంగా కడపలో వైఎస్ఆర్ విగ్రహానికి టిడిపి జెండాలు కట్టే విషయంలో తాను తమదైన రోజున టిడిపి నాయకుల ఇళ్ళకే వైసీపీ జెండాలు కడతారు అని చెప్పిన మాటకు ప్రవీణ్ తన ఇంటి గేటుకు ఏడిపి జెండా కడతానన్నారని కానీ కానీ ప్రవీణ్ కే కాదు రాష్ట్రంలోని టిడిపి నాయకులు ఎవరు జండా కట్టే ధైర్యం లేదన్నారు. నా ఇంటి గేటుకు జెండా కడతారన్న ప్రవీణ్ సవాళ్లు స్వీకరించి తన స్థాయిని దిగజార్చుకోలేనన్నారు. ధర్మ యుద్ధంతో తనను ఓడించాలి కానీ ఎలాంటి ప్రలోభాలకు లొంగనని తన ఊపిరి ఉన్నంతవరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి సేవ చేస్తానని, తాను మరణించే సమయంలో కూడా తన వారసులకు వైసీపీ జెండా గురించి వివరిస్తారని తెలిపారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలో నమ్ముకున్న వైసిపి శ్రేణులకు టిటిడి బోర్డు సభ్యులుగా చిప్పగిరి ప్రసాద్ మారుతి ప్రసాద్ మున్సిపల్ చైర్పర్సన్ గా వేములపల్లి లక్ష్మీదేవి పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్గా ఇంకా విజయలక్ష్మి లాంటి పదవులను ఎంతోమందికి భరించేలా వైసిపి ముందడుగు వేసింది అన్నారు. తన రాజకీయ సమాధి గురించి మాట్లాడిన ప్రవీణ్ ఆయనకు వరించిన పదవి ఏంటో స్పష్టం చేయాలని కోరారు. టిడిపిలో ప్రవీణ్ రెడ్డికి తాడు లేదు బొంగరం లేదన్న సామెతను గుర్తు చేశారు. తాము ప్రొద్దుటూరు నియోజకవర్గ అభివృద్ధిని కాంక్షించామే కానీ ప్రతిపక్ష నాయకుల పై కక్ష సాధింపులు చర్యలు చేపట్టలేదు అన్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనులను కొన్నిటి గురించి ఆయన వివరించారు. టిడిపి ఈ నాలుగేళ్ల పాలనలో ఎలాంటి అభివృద్ధి చేపడుతారో స్పష్టం చేయాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు కౌన్సిలర్ వరికూటి ఓబులరెడ్డి గోపవరం పంచాయతీ ఉప సర్పంచ్ రాఘవేంద్ర రెడ్డి వైసీపీ నాయకులు మార్తల ఓబులరెడ్డి నల్లదేసి జంగమయ్య కంభం వెంకటేశ్వర్లు తుపాకుల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.




## హెచ్ఐవి అంటువ్యాధి కాదు...

కె.వి పల్లి, మే 29 ప్రభాతవార్త;
హెచ్ఐవి అంటువ్యాధి కాదని, అది అంటించుకునే వ్యాధి అని తెలిపారు. చిత్తూర్ మార్గంలోని ఇందిరమ్మ కాలనీ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ ని



యంత్రణ సంస్థ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ, పీలేరు కోర్ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ హెచ్ఐవి, ఎయిడ్స్ పట్ల అవగాహన లేమితో కొందరు ఈ వ్యాధి బారిన పడుతున్నారని అన్నారు. ప్రజలకు వ్యాధి నివారణ, నియంత్రణ పట్ల తగిన అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందని చెప్పారు. ఈ సందర్భంగా కెసి నటరాజ్ కళాబృందం ఆధునిక వీధి నాటికల ద్వారా హెచ్ఐవి, ఎయిడ్స్ ఎలా వస్తుంది, ఆ వ్యాధి సోకకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, బాధితుల పట్ల వివక్ష చూపకుండా ఎలా కలసి జీవించాలని అవగాహన కల్పించింది. ఈ కార్యక్రమములో ఐసిటిసి కౌన్సిలర్లు రవి, మోహన్ మురళి, కోర్ స్వచ్ఛంద సేవా సంస్థ మేనేజర్ సుమలత ఔట్ రీచ్ వర్కర్లు హసీనా, రాజమ్మ, శైలజ పాల్గొన్నారు.

## బహిరంగ సభకు బయలుదేరిన టిడిపి నాయకులు

కమలాపురం మే 29 ప్రభాత వార్త
టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్త నరసింహారెడ్డి ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గం లో నిర్వహిస్తున్న మహానాడు బ



హిరంగ సభ విజయవంతం చేసేందుకు చేపట్టిన జన సమీకరణలో కమలాపురం మండలం నుంచి భారీ స్థాయిలో తెలుగు తమ్ముళ్లు మహానాడు ప్రాంతానికి తరలి వెళ్లారు కమలాపురం నగరపంచాయతీ నుండి ఖాదర్ భాష దాది రామయ్య ఆధ్వర్యంలో 1000 మంది యువత భారీ బైక్ ర్యాలీ గా వెళ్లరు మండలం నుంచి 10వేల మందిని జనసమికరణచేసి బహిరంగ సభకు తరలించారు.ముందుగా స్థానిక టీడీపీ కార్యాలయం వద్ద టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్త నరసింహారెడ్డి బైక్ ర్యాలీని ప్రారంభించారు. అనంతరం బస్సులకు జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మనపై ఎంతో నమ్మకంతో మహానాడు నిర్వహణ ఆపగించారాని తెలిపారు అనమాకాని నిలబెటలసిన బాధ్యత మనపై ఉందనారు మీ అందరి సహాకారంతోనే ఇంతటి గొప్పటి కార్యక్రమాన్ని విజయవంతం చేశామని ఇప్పుడు జరుగుతున్న బహిరంగ సభను కూడా విజయవంతం అయితే ఇదేవిధంగా కృషి చేద్దామన్నారు మన నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులు తెప్పించుకునేందుకు ఇదో గొప్ప అవకాశం అని ఇది మీ అందరి సహాకారంతోనే విజయవంతమైందన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు

## ఘర్షణ కేసులో ఆరుగురికి రిమాండ్

చాపాడు. మే 29. ప్రభాతవార్త.
మండలంలోని వి. రాజుపాలెం గ్రామంలో జరిగిన ఘర్షణ కేసులో ఆరుగురిని కడప కేంద్ర కారాగారానికి రిమాండ్ కు గురువారం తరలించినట్లు చాపాడు పోలీసులు తెలిపారు. వివరాలలోకి వెళితే,, వి, రాజుపాలెం పెన్నా నది పరివాహక ప్రాంతంలో సర్వే నెంబర్ 490 నందు ఇసుక దిబ్బలను చదును చేసుకుని ఆక్రమించు కోవాలనే ఉద్దేశంతో పల్లెం శ్రీనివాసులు వర్గానికి, నల్ల సింగ్ పవన్ వర్గాలకు జరిగిన ఘర్షణ కేసులో నల్ల సింగ్ పవన్ తీవ్రంగా గాయపడడం జరిగింది. . అదేవిధంగా ఇసుక దిబ్బలను ఎవరైనా ఆక్రమించుకుంటే చట్టపరమైన చర్యలు తప్పవని తహసీల్దార్ హెచ్చరించారు.

## మహానాడుకు తరలిన కురబలకోట నాయకులు

కురబలకోట మే 29 ప్రభాతవార్త
కడపలో జరుగుతున్న మహానాడుకు కురబలకోట మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. టిడిపి ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ మహానాడుకు తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జ్ జయ చం



ద్రారెడ్డి ఆధ్వర్యంలో వాహనాల్లో బయలుదేరి వెళ్లారు. మహానాడులో ఉన్న టిడిపి నాయకులను కలసి ముచ్చటించారు. కురబలకోట నాయకులు జంగా రాఘవరెడ్డి, మోహన్ రెడ్డి, షేక్ అయూబ్, శ్రీనాథ్ రెడ్డి ముస్తఫా తిమ్మ రాయుడు వై జి సురేంద్ర, సర్పంచ్ అమరావతి అమ్మ వెంకటరమణారెడ్డి గడ్డం నరసింహులు వెంకటరమణ, రాజంపేట పార్లమెంటరీ బీసీ సెల్ అధ్యక్షులు పి సురేంద్ర యాదవ్, ఎల్లారెడ్డి నాయకులు పాల్గొన్నారు.

## అక్రమాలు జరగకుండా పని చేయాలి

పీలేరు మే 29 ప్రభాతవార్త :
ప్రజా పంపిణీ అక్రమాలకు తావు లేకుండా ప్రజా పంపిణీ వ్యవస్థ పని చేయాలని పీలేరు తహసిల్దార్ భీమేశ్వరరావు సూచించారు. ఈ మేరకు గురువారం మండల పరిధిలోని చౌక దుకాణాలను ఆయన తనిఖీలు నిర్వహించారు.



ఈపాస్ యంత్రం తూనికలు కొలతల యంత్రం బోర్డులు ప్రజా కంపెనీకి అవసరమయ్యే నిత్యవసర సరుకులు సక్రమంగా ఉన్నాయా లేదా అని తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ వచ్చే నెల నుంచి ఎండియు వాహనాలు కాకుండా నేరుగా చౌక దుకాణం వద్దనే ప్రజా పంపిణీ వ్యవస్థ జరుగుతుందని ప్రజలు ఇదే విషయాన్ని గుర్తించి నిత్యవసర సరుకులు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. తూనికలు కొలతల్లో తేడా వస్తే కేసు నమోదు చేస్తామని శాఖా పరమైన చర్యలకు అర్హులవుతారని తహసిల్దార్ స్పష్టం చేశారు. తహసిల్దార్ వెంట రెవెన్యూ సిబ్బంది చౌక దుకాణ యజమానులు పాల్గొన్నారు.

## మహానాడుకు నాయకులు కార్యకర్తలు

రాజుపాళెం,మే29,ప్రభాతవార్త.
మండల పరిధిలోని ప్రతి గ్రామం నుండి కడప మహానాడు బహిరంగసభకు గురువారం టిడిపి నాయకులు కార్యకర్తలు బస్సులలో,కార్లలో భారీగా తరలి వెళ్లారు.ప్రతి గ్రామం నుండి కడపకు టిడి



పి నిర్వహించు మహానాడుకు వెళ్ళటకు నాయకులు కార్యకర్తలు ఎంతో ఉత్సాహంగా కనిపించారు.నియోజకవర్గంస్థాయి టిడిపి నాయకులు ఏర్పాటు చేసిన వాహనాలు,సొంతవాహనాలలో ముఖ్యమంత్రి,టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు బహిరంగసభకు పెద్దసంఖ్యలో తరలివెళ్ళారు.టిడిపి అధిష్టానం ఆదేశాలమేరకు నియోజకవర్గ స్థాయి,మండలస్థాయి ప్రజాప్రతినిధులు మరియు నాయకులు ఆదేశంతో గ్రామస్థాయి టిడిపి నాయకులు,శ్రేణులు మహానాడుబహిరంగసభను ప్రతిష్టాత్మకంగా తీసుకొని అత్యధిక సంఖ్యలో జనసమీకరణ చేసి బస్సులు, కార్లలో తరలివెళ్ళారు.మహానాడు సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే నంద్యాలవరదరాజులరెడ్డి పిలుపు మేరకు మండలం నుండి వందల సంఖ్యలో వాహనాలు,వేల సంఖ్యలో జనాలు మహానాడుకు తరలి వెళ్ళారు.పలు గ్రామాల నుండి జి.వి.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి అనుచరులు చాలామంది కార్లలో వెళ్ళటం విశేషం. దీంతో మండలంలోని టిడిపిలో వర్గవిభేధాలు కనిపించాయి.

## ఘనంగా గంగమ్మ జాతర మహోత్సవం.

చిట్వేలి, మే 29, ప్రభాతవార్త:
మండల పరిధిలోని తిమ్మయ్య గారి పల్లి పంచాయతీ చిల్లావాండ్లపల్లి నందు గురువారం గంగమ్మ జాతర మహోత్సవం ను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. బంధుమిత్రుల రాకతో గ్రామం కళకళలాడింది. గర్భగుడిలో కొలువైన అమ్మవారిని ఉదయం నుంచి వేలాది మంది భక్తులు భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. జంతుబలులు,పోలి నిర్వహించి తమను చల్లగా చూడాలని, పాడి పంటలు చేకూర్చాలని గ్రామస్తులు అమ్మవారిని వేడుకున్నారు. సాయంత్రం పందారపు బండ్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసు యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంది.

## యువతిపై కత్తితో దాడి

ముద్దనూరు, మే 29, ప్రభాతవార్త:
మండలంలోని నల్లబల్లె గ్రామానికి చెందిన హరిణిపై రాయచోటి కి చెందిన క్రాంతి గురువారం ఇంటి ఆవరణలో కుటుంబ సభ్యులు లేని సమయంలో యువతిపై దాడికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల మేరకు యువతి గతంలో కడపలోని ఓ ప్రైవేట్ కళాశాలలో బీటెక్ చదువుతుండగా అదే కళాశాలలో ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న క్రాంతి కిరణ్‌తో పరిచయం ఏర్పడినప్పటి నుంచి వేధిస్తుండడంతో యువతి ఫోన్ నెంబర్లు మారుస్తూ వస్తుండగా, యువతి బెంగళూరులో ఉద్యోగ చేస్తున్న ప్రదేశంలో కూడా వేధింపులు గురిచేస్తూ ఉంటే గత జనవరిలో అక్కడ కూడా ఫిర్యాదు చేసిన, వేధిస్తుండడంతో ఇంటి దగ్గర నుంచే ఉద్యోగం చేస్తున్నది, యువతి అడ్రస్ తెలుసుకుని ఇక్కడికి వచ్చి ఫోన్ నెంబర్ చెప్పాలని యువతిపై దాడి చేసినట్లు వివరించారు. ఈ ఘటనపై బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో చికిత్స నిమిత్తం జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రికి మహిళను తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

## మదనపల్లి జిల్లా హామీని గాలికి వదిలేశారు

పీలేరు మే 29 ప్రభాతవార్త :
గత ఎన్నికల్లో మేం అధికారంలోకి వస్తే అది చేస్తాం. ఇది చేస్తాం. అంటూ సూపర్ సిక్స్ హామీలతో పాటు మదనపల్లిని జిల్లా చేస్తామని స్వయంగా ప్రకటించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏమీ చేయలేక,జిల్లా హామీలు కూడా గాలికి వదిలేశారని ఉమ్మడి రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ నల్లారి తిమ్మారెడ్డి అన్నారు. కేవలం హామీలకు మాత్రమే పరిమితమయ్యారని ఎద్దేవా చేశారు.

## ఏపీఆర్జేసీ లో ఇంటర్ ప్రవేశాలకు కౌన్సిలింగ్ ప్రశాంతం

కెవిపల్లి, మే 29 ప్రభాతవార్త :
ఆంధ్రప్రదేశ్ గురుకుల జూనియర్ కళాశాల ల్లో ఇంటర్ ప్రవేశాలకు అన్నమయ్య జిల్లా కేవీ పల్లి మండలం గ్యారంపల్లి గురుకుల జూనియర్ కళాశాలలో ఈ నెల 26వ తేదీ నుండి



అనుమతి పత్రం అందజేస్తున్న ప్రిన్సిపాల్

28వ తేదీ వరకు ఏపీఆర్ఐఎస్ కార్యదర్శి బి. మస్తానయ్య ఆదేశాల మేరకు కౌన్సిలింగ్ నిర్వహించినట్లు రాయలసీమ రీజియన్ కన్వీనర్ డాక్టర్ ఎం. చెన్నకేశవులు తెలియజేశారు. రాయలసీమ రీజియన్ పరిధిలోని కడప, కర్నూలు, చిత్తూరు, అనంతపురం ఉమ్మడి జిల్లాల నుంచి అనేక మంది విద్యార్థులు హాజరై వారికి నచ్చిన కళాశాలలను ఎంపికచేసుకొని ప్రవేశాలు పొందారు. రాయలసీమ రీజియన్ పరిధిలోని గ్యారంపల్లి బాలుర గురుకుల జూనియర్ కళాశాల, కొడిగేనహల్లి బాలుర గురుకుల జూనియర్ కళాశాల, కర్నూలు ఉర్దూ మైనారిటీ బాలుర కళాశాలల్లో సీట్ల కోసం ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేశారు. సోమవారం ఎంపీసీ గ్రూపుకు 123 మంది మంగళవారం బైపీసీ గ్రూపుకు 119 మంది బాలురు, బుధవారం ఎంఇసి సీఈసీ గ్రూపులకు 86 మంది సీట్లు సాధించారు. కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని డాక్టర్ జయం శ్రీనివాస గుప్తా పర్యవేక్షించారు. కౌన్సిలింగ్ కొరకు అసిస్టెంట్ కన్వీనర్ గ్యారంపల్లి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ బ్రహ్మాజీ, కోడిగినహల్లి కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి జలజ, కర్నూల్ మైనార్టీ కళాశాల ప్రిన్సిపాల్ ముభసిర బేగం, లెక్చరర్స్ డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ రమాదేవి, శేఖర్, సురేష్, పురుషోత్తం, తనూజ, కొండయ్య, షకీల్ అహ్మద్, సయ్యద్ భాషా, రామకృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహానాడుకు భారీగా తరలి వెళ్లిన నల్లారి దళం

కలికిరి, మే 29, ప్రభాతవార్త:
తెదేపా ఆధ్వర్యంలో కడపలో జరిగిన మహానాడు కార్యక్రమానికి తెదేపా ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే నల్లారి



కిశోర్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆయన నల్లారి దళం భారీగా వేలాది మంది తెదేపా నాయకులు, కార్యకర్తలు వేలాది వామనాలలో మహానాడుకు తరలి వెళ్లారు. మహానాడు కార్యక్రమానికి అత్యధిక సంఖ్యలో వాహనాలతో కార్యక్రమానికి హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. దీంతో పీలేరు నియోజకవర్గంలోని కలికిరి, పీలేరు, కేవీ పల్లి, గుర్రంకొండ, కలకడ, వాల్మీకిపురం మండలాల నుంచి తెదేపా నాయకులు, కార్యకర్తలు అదే విధంగా తెదేపా సర్పంచులు, ఎంపీటీసీలు అత్యధిక వాహనాలలో కార్యకర్తలను, మహిళలను తరలించారు. రాజంపేట పార్లమెంటు జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు వాసనూరి చంద్రశేఖర్, పీలేరు తెదేపా నాయకులు, కలికిరి మేజర్ పంచాయతీ సర్పంచ్ తనయుడు రెడ్డివారి యోగేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో వాహనాలతో మహానాడుకు కార్యకర్తలు, మహిళలు వెళ్లారు. మర్రికుంటపల్లె పంచాయతీ సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, చీకటిపల్లె మాజీ సర్పంచ్ సుధాకర్‌రెడ్డి, పల్లవోలు మాజీ సర్పంచ్ షాబుద్దీన్, గుట్టపాలెం తెదేపా నాయకులు కంబం వెంకట రమణారెడ్డి, మేడికుర్తి పంచాయతీ మాజీ ఎంపీటీసీ జనార్ధన్‌గౌడ్, మేడికుర్తి పంచాయతీ టీడీపీ నాయకులు సురేష్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలోనూ భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు మహానాడుకు వెళ్లడం జరిగింది. మహానాడుకు అత్యధిక సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు వెళ్లేందుకు తెదేపా సీనియర్ నాయకులు కొటాల చల్లయ్య, పీలేరు నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు కె.అగస్తీశ్వర్, తెదేపా సీనియర్ నాయకులు ఎర్రంరెడ్డి రమేష్‌శెట్టి, పలువురు టీడీపీ నాయకులు, మైనార్టీ నాయకులు అఫ్రోజ్ బాషా, సనావుల్లా, శ్రీనివాస కళాశాలల అధినేత వెంకటరెడ్డి, వాటర్‌షెడ్ రవి, పలువురు మహానాడు కార్యక్రమం విజయవంతానికి అత్యధిక సంఖ్యలో నాయకులను, కార్యకర్తలను తరలించారు.

## మహానాడు విజయవంతం

పెండ్లిమర్రి, మే 29, ప్రభాతవార్త:
మూడు రోజుల పాటు జరిగిన మహానాడు పండగ సందర్భంగా కమలాపురం ఎమ్మెల్యే కృష్ణచైతన్యరెడ్డి, పుత్తా నరసింహారెడ్డిలు కష్టపడి విజయవంతం చేశారని సీఎం చంద్రబాబునాయుడు, లో



కేష్‌లు వారిని అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహానాడు విజయవంతం కావడంతో కార్యకర్తలు, నాయకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా కమలాపురం నియోజకవర్గ ఎమ్మెల్యేని ప్రత్యేకంగా అభినందించి ఆలింగనం చేసుకోవడం చేసుకున్నారు. మహానాడులో కమలాపురం నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో నాయకులు, ప్రజలు పాల్గొన్నారు. పెండ్లిమర్రి మండలం నుంచి భారీగా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పెండ్లిమర్రి మండలం కమిటీ అధ్యక్షుడు గంగిరెడ్డి ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్లారు. అందుకు ఆయన అన్ని రకాల ఏర్పాట్లు చేసి ప్రజలకు, కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకున్నారు.

## ప్రారంభం కాని ఆధార్ సెంటర్

కలికిరి, మే 29, ప్రభాతవార్త:
మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీ సచివాలయంలో ఆధార్ సెంటర్ ప్రారంభానికి నోచుకోలేదు. జిల్లా కలెక్టర్ మండల ప్రజల సౌకర్యార్థం ప్రజలు ఇబ్బందులు పడకూడదని కలికిరి మండలం మర్రికుంటపల్లె పంచాయతీ సచివాలయానికి ఆధార్ సెంటర్‌ను మంజూరు చేయడం జరిగింది. ఆధార్ సెంటర్‌ను మంజూరు చేసి నెలలు గడుస్తున్నా మండల స్థాయి అధికారుల పర్యవేక్షణ లోపంతో సచివాలయంలో ఆధార్ సెంటర్ ప్రారంభానికి నోచుకోలేదు. దీంతో ప్రజలు, విద్యార్థులు ఆధార్ కార్డులో మార్పులు, చేర్పులకు పలు ఇబ్బందులు పడుతున్నారు. ఇకనైనా మండల స్థాయి అధికారులు స్పందించి ఆధార్ సెంటర్ ప్రారంభించి ప్రజల ఇబ్బందులను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాల్సి ఉంది.

## మహానాడుకు కదం తొక్కిన తెలుగు తమ్ముళ్లు.

తంబళ్లపల్లె మే 29 ప్రభాతవార్త ః
తంబళ్లపల్లె టిడిపి నియోజకవర్గ రథసారథి దాసరపల్లి జయచంద్ర రెడ్డి ఆదేశాల మేరకు గురువారం తంబళ్లపల్లె నుండి మండల టిడిపి అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి ఆధ్వర్యంలో మహానాడు కు తెలుగు తమ్ముళ్ల చంద్రబాబు నాయుడు,లోకేష్, జయ చంద్రారెడ్డి నాయకత్వాలు వర్ధిల్లాలని నినాదాలతో కదం తొక్కారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు సిద్దమ్మ, బీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తులసీదర్ నాయుడు,క్లస్టర్ ఇన్చార్జి లు బెరి శ్రీనివాసులు, బిఎంఆర్, కాలా నారాయణ, నరసింహులు నాయుడు, తరుగు శివారెడ్డి,మండల ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తి నాయుడు, గోపి దిన్నె ఉత్తమ రెడ్డి, పురుషోత్తం, వీరాంజనేయులు, వెంకట్ రెడ్డి, నరసింహులు,, సుధాకర్ రెడ్డి, సామి రెడ్డి, రామచంద్రారెడ్డి, సుధాకర్,కోటకొండ మాజీ ఎంపీటీసీలు రాజేష్, చిన్న రెడ్డప్ప,రేణుమాకులపల్లి రాధాశెట్టి, నిజాముద్దీన్, ఆనంద నాయుడు, రెడ్డప్ప నాయుడు, గ్రామ కమిటీ అధ్యక్షులు చెన్నక చంద్ర మోహన్, మధుకర్ రెడ్డి, శంకర్ రెడ్డి, ఉప్పు వెంకటరమణ,చందు నాయక్,శివకృష్ణ, జగదీశ్వర్, శ్రీనివాసులు, వెంకటరమణారెడ్డి, నాగేంద్ర నాయుడు, రాము, జైపాల్ నాయుడు, గోపి దిన్నె శ్రీనివాసులు, గులాం, అల్లావుద్దీన్, భాష, పీర్ల మాబు, ఐసుల కిట్ట, నాయకులు కార్యకర్తలు, మహిళలు బస్సులలోతరలి వెళ్లారు.



## కోదండరాముని సన్నిధిలో జగ్గయ్యపేట ఎమ్మెల్యే



ఒంటిమిట్ట మే 29 ప్రభాతవార్త

త్రేతాయుగం నాటి పురాతన చరిత్ర కలిగి అశేష జనవాహినితో విశేష పూజలు అందుకుంటున్న ఆంధ్ర భద్రాచలం ఏకశిలానగరం ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి దర్శనార్థం జగ్గయ్యపేట ఎమ్మెల్యే రాజగోపాల్ తాతయ్య గురువారం రావడం జరిగింది. ఈ సందర్భంగా ఒంటిమిట్ట ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు సోమిశెట్టి. మనోహర్ బాబు టీటీడీ పరిరక్షణలో ఆలయ అర్చక బృందం ఆధ్వర్యంలో ఆయనకు స్వాగతం పలుకుతూ ఆలయ ప్రదక్షిణ గావిస్తూ అంత రాలయంలోకి తీసుకెళ్లారు. అనంతరం అర్చకులు ఎమ్మెల్యే గోత్రనామాలతో శ్రీ సీత రామ లక్ష్మణ మూలవరులకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి శాలువా కప్పి పూలమాలవేసి సత్కరించి వేద ఆశీర్వచనం గావించి స్వామివారి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. శ్రీ కోదండ రామస్వామి ఆలయ చరిత్రను వివరించడం జరిగింది. ఆలయ చరిత్రను విన్న ఆయన మంత్రముగ్ధులయ్యాడు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు కిరణ్ కుమార్, లోకేష్, సుబ్బయ్య, శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

## నేడు యోగా కార్యక్రమం

ఒంటిమిట్ట మే 29 ప్రభాతవార్త

ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి దేవాలయ దక్షిణ భాగం ఉద్యానవనంలో క్షేత్రస్థాయి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నేడు యోగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ ఎంపీడీవో ప్రసాద్ తెలియజేశారు. కావున పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీలు, ఆశా వర్కర్లు, వైద్య ఆరోగ్య సిబ్బంది తదితర ప్రభుత్వ అధికారులు నేటి తెల్లవారుజామున 5:30 కు కచ్చితంగా హాజరుకావాలని తెలియజేశారు. అదేవిధంగా ఇతరులు ఎవరైనా యోగాసనాల్లో పాల్గొనవచ్చని గురువారం తెలియజేశాడు.

## మహానాడుసభకు తరలిన నాయకులు ప్రజలు



ప్రొద్దుటూరు మే 29 ప్రభాతవార్త

ఎంతో ప్రతిష్టాత్మకంగా తెలుగుదేశం పార్టీ కడపలో గురువారం నిర్వహిస్తున్న మహానాడు బహిరంగ సభకు స్థానిక 26,27 వార్డులోని టిడిపి నాయకులు తలారి రమేష్ కాచన శ్రీనివాస్ రెడ్డి సాయిరాం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఈ రెండు వార్డుల నుండి నాలుగు బస్సుల ద్వారా జగన్ సమీకరణ చేసి సభకు తరలించినట్లు తెలిపారు రాష్ట్రంలో అభివృద్ధి ప్రజా సంక్షేమం తెలుగుదేశం పార్టీతో సాధ్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రానికి మేలు జరుగుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## దళితులపై పోలీసులు దాడి చేయడం తగదు

బద్వేలు అర్బన్, మే 29 ప్రభాతవార్త:



తెనాలి పట్టణంలో పోలీసులు దళితులపై దాడి చేయడాన్ని ఖండిస్తున్నామని దళిత ప్రజాసంఘాల నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ దళితులపై ఎవరైనా తప్పుచేస్తే చట్టపరంగా శిక్షించవలసిన పోలీసులే దళితులపై దా డిచేయడం తగదని, రౌడిషీటర్ పేరుతో నడిరోడ్డుపై వారిపై లాఠీ చార్జి చేసిన వారిని ఉద్యోగం నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. మానవ హక క్కలను ఉల్లంఘించిన పోలీసుల పై ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి ముండ్లపాటి పిచ్చయ్య, దళిత సీనియర్ నాయకులు బత్తులకూరి కేశవయ్య, డిఎస్పీఎస్ నాయకులు వెంకట రమణ, డీబీఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎస్ఎంఇల అభివృద్ధికి ఉద్యమ్ రిజిస్ట్రేషన్ వర్క్ షాప్

ఎడ్యుకేషన్ మే 28 ప్రభాతవార్త :

వైఎస్ఆర్ కడప జిల్లా పరిశ్రమల కేంద్రం ఆధ్వర్యంలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల సామర్థ్యాన్ని మెరుగుపరచేందుకు రాంప్ ద్వారా ఉద్యమ్ నమోదుపై శిక్షణా కార్యక్రమం నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ లో నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ చాంద్ భాషా ప్రారంభించారు. కార్యక్రమంలో పరిశ్రమల చట్టబద్ధత, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, నమోదు విధానం, ఆన్‌లైన్ ప్రక్రియలపై అవగాహన కల్పించారు. ఈ శిక్షణలో జిల్లాలోని యువ పారిశ్రామిక వేత్తలు పాల్గొన్నారు. వారికి నమోదు ధ్రువీకరణ పత్రాలు, అవసరమైన సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, పరిశ్రమల ప్రోత్సాహక అధికారులు శైలజ, పవన్ కుమార్ పాల్గొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు పరిశ్రమల అభివృద్ధికి ఎంతో దోహదపడతాయన్నారు.

## ఫీజుల నియంత్రణ చట్టం అమలుచేయాలి

ఎడ్యుకేషన్ మే 28 ప్రభాతవార్త :



కార్పొరేట్, ప్రయివేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజులను అరికట్టే విధంగా చట్టాన్ని అమలు చేయాలనీ ప్రగతిశీల విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు నరేంద్ర సుబ్బరాయుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు రాష్ట్ర ప్రభుత్వం కడపలో ఏర్పాటు చేసిన తెలుగు దేశం మహానాడులో విద్యారంఘం, నిరుద్యోగ సమస్యలపై చర్చించకపోవడం అన్యాయం అన్నారు. ప్రధానంగా గత విద్యా సంవత్సరం నుంచి రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని, విద్యా సంవత్సరం ప్రారంభమైన మొదటి రోజే విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలు సకాలంలో అందించాలని కోరారు. అలాగే డిగ్రీలో ఆన్లైన్ అడ్మిషన్లు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 77 రద్దు చేసి పేద విద్యార్థులు ఉన్నత చదువులకు అవకాశం కల్పించాలని కోరారు. విద్యా శాఖ అధికారుల యొక్క నిర్లక్ష్యానికి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీజుల్లో దోపిడీకి వ్యతిరేకంగా ఉద్యమాలు ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గోపి కేశవ నరసింహ గౌతమ్ మహేష్ పాల్గొన్నారు.

## సోమ బాలయ్య ఆధ్వర్యంలో మహానాడుకు

ప్రొద్దుటూరు అర్బన్, మే 29 ప్రభాతవార్త :

స్థానిక 36వ వార్డులోని గీతాశ్రమం వద్ద నుంచి గురువారం కౌన్సిలర్ సోమా బాలయ్య ఆధ్వర్యంలో కడపలో జరుగుతున్న ప్రతిష్టాత్మక మహానాడుకు టిడిపి నాయకులు,కార్యకర్తలు, ప్రజలు భారీ ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా సోమ బాలయ్య మాట్లాడుతూ కడప జిల్లాలో ఎప్పుడూ జరగని విధంగా మహానాడు విజయవంతం కావాలని తమ వంతుగా ప్రొద్దుటూరు నుంచి మూడు బస్సులలో ఎమ్మెల్యే వరదరాజులు రెడ్డి,నంద్యాల కొండారెడ్డిల వెళుతున్నామన్నారు.



# తంబళ్లపల్లె నుండి మహానాడుకు పోటెత్తిన పసుపు దండు

నారీమణులతో కల్వనా రెడ్డితెలుగు తమ్ముళ్లతో జయచంద్రారెడ్డి.





తంబళ్లపల్లె మే 29 ప్రభాతవార్త ః

తంబళ్లపల్లె నియోజకవర్గం నుండి కడప మహానాడు బహిరంగ సభకు టిడిపి నియోజకవర్గం ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి, సమన్వయకర్త సీడ్ మల్లికార్జున నాయుడు మరోవైపు జయచంద్రారెడ్డి సతీమణి కల్పనా రెడ్డి ఆమె సోదరుడు మంత్రి గిరిధర్‌రెడ్డిలు జన సమీకరణలో ప్రతిష్టాత్మకంగా చేపట్టడంతో అంచనాలకు మించి పసుపు దండు తరలి వెళ్ళింది. తంబళ్లపల్లె నియోజకవర్గంలోని ఆరు మండలాల నుండి సుమారు 300 బస్సులకు పైగా అదనంగా వందల సంఖ్యలో కార్లలో తెలుగు తమ్ముళ్లు చంద్రబాబు, లోకేష్, జయచంద్రారెడ్డి నాయకత్వాలు వర్ధిల్లాలి నినాదాలతో మహానాడుకు తరలి వెళ్లారు. గురువారం ఉదయం తంబళ్లపల్లె ఇన్చార్జి దాసరిపల్లి జయచంద్రారెడ్డి, సమన్వయకర్త సీడ్ మల్లికార్జున నాయుడు లు బి కొత్తకోట, పీటీఎం, కురబలకోట మండలాల తెలుగు తమ్ముళ్లతో బయలుదేరగా జయ చంద్రారెడ్డి సతీమణి కల్పనా రెడ్డి తన సోదరుడు మంత్రి గిరిధర్ రెడ్డి సహకారంతో భర్త జేసీఆర్ స్ఫూర్తితో తంబళ్లపల్లె, మొలకలచెరువు, పెద్దమండెం మండలాలకు చెందిన వేలాదిమంది మహిళా మణులతో మహానాడు సభకు ఉత్సాహంగా తరలి వెళ్లారు. తంబళ్లపల్లె రాజకీయ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా జయచంద్ర రెడ్డి దంపతులు విడివిడిగా మహానాడుకు ఇచ్చిన పిలుపుకు అంచనాలకు మించి తెలుగు దేశం శ్రేణులు, మహిళలు హాజరు కావడం విశేషం. తంబళ్లపల్లె నియోజకవర్గం నుండి మహానాడుకు కేటాయించిన బస్సులు చాలకపోవడంతో పలు మండలాలలో తెలుగు తమ్ముళ్లు, మహిళలు స్వచ్ఛందంగా వాహనాలు ఏర్పాటు చేసుకొని మహానాడుకు తరలి వెళ్లారు. తంబళ్లపల్లి నియోజకవర్గం నుండి భారీ ఎత్తున తెలుగుదేశం పార్టీ శ్రేణులతో పాటు ప్రజలు, రైతులు, యువ తో, ముఖ్యంగా మహిళలు మహానాడుకు తరలి వెళ్లడంతో ఆరు మండలాలలో మండల ప్రధాన కేంద్రాలు జన సందడి లేక వెలవెల బోయాయి. మహానాడు కార్యక్రమం విజయవంతం కావడంతో తంబళ్లపల్లె నుండి వేలాదిగా తరలివచ్చిన తెలుగు తమ్ముళ్లు, మహిళా మణులకు దాసరిపల్లి జయచంద్ర రెడ్డి, కల్పనా రెడ్డి, మంత్రి గిరిధర్ రెడ్డి, సమన్వయకర్త సీడ్ మల్లికార్జున నాయుడులు మన స్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎమ్మెల్యే వరద ఆధ్వర్యంలో తరలిన టిడిపి శ్రేణులు



ప్రొద్దుటూరు, మే 29, ప్రభాతవార్త

జిల్లా కేంద్రమైన కడప నగరం సమీపంలోని కమలాపురం నియోజకవర్గం పబ్బాపురం గ్రామంలో గత రెండు రోజుల నుండి ఎంతో ప్రతిష్టాత్మకంగా మహానాడు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే అందులో భాగంగా మూడవరోజు గురువారం నిర్వహించే భారీ బహిరంగ సభకు ప్రొద్దుటూరు నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులు ముఖ్యమైన టిడిపి నాయకులు 400 బస్సులు 300 కార్లలో టిడిపి శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా బయలుదేరిన టిడిపి నాయకులు, కార్యకర్తలు జోహార్ ఎన్టీఆర్, జై తెలుగుదేశం, జై చంద్రబాబు అంటూ నినాదాలు చేస్తూ ఉత్సాహంగా వాహనాలలో సభా ప్రాంగణానికి చేరుకున్నారు. ఈ బహిరంగ సభకు తరలి వెళ్లిన టిడిపి శ్రేణులకు సుమారు 6000 మందికి పైగా టిడిపి బీసీ నాయకులు చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో భోజన ఏర్పాటు చేయడం విశేషం.

## మహానాడుకి తరలి వెళ్లిన తమ్ములు



రామసముద్రం మే 29 ప్రభాతవార్త

మహానాడుకు మండలం నుండి భారీగా తరలివెళ్లిన తెలుగు తమ్ముళ్లు గురువారం కడప లో జరిగే మహా నాడుకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఏపీ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలు శ్రేయస్సు కోసం తలపెట్టిన మహా నాడు మహోత్సవ కార్యాక్రమానికి మదనపల్లి శాసనసభ్యులు షాజహాన్ బాషా ఆదేశాలు మేరకు మండల టిడిపి పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో క్లస్టర్స్ యూనిట్ ఇన్చార్జి, బూత్ ఇన్చార్జి లు ఇతర అనుబంధ కమిటీ సభ్యులు మరియు తెలుగుదేశం పార్టీ అభిమానులు, వాహనాల్లో భారీగా తరలి వెళ్లారు.మహానాడు కు బయలుదేరిన వారిలో మాజీ జడ్పీటీసీ మునివెంకటస్వామీ , గబ్బురి బద్రీనాథ్,స్థానికం రాజేంద్ర,రెడ్డివారిప్రదీప్ రెడ్డి, ఆన్సర్ బాషా,రూపేష్ రెడ్డి,వికాస్ స్వామి, లోకానాథ్ రాజు,బందెల శివ, చెంగారెడ్డి,మాజీ సర్పంచ్ రెడ్డి శేఖర్,మట్లవారిపల్లె వేణు ఎల్ శివ,శంకర,పాలు శీన, మంజునాథ్ రెడ్డి,బాబాసాబ్, మంజునాథ్, రామకృష్ణ వాల్మీకి కిట్ట,గోపాలకృష్ణ,ఉబేద్ తదితరులు వెళ్లారు.

## బత్తల పవన్ కుమార్ ఆధ్వర్యంలో మహానాడుకు..



కడప కార్పొరేషన్, మే 29 ప్రభాతవార్త:

కూటమి ప్రభుత్వం ఆదేశాల మేరకు మూడవరోజు మహానాడు సభకు పెద్ద ఎత్తున బస్సులతో జన సమీకరణ బయలుదేరడం జరిగిందని 9వ డివిజన్ బీజేవైఎం రాష్ట్ర నాయకులు బత్తల పవన్ కుమార్ తెలిపారు. కడప జిల్లాలో కూటమి ప్రభుత్వం మహానాడు ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ ను ఒప్పించి కడపలో ఇంత బ్రహ్మాండంగా మహానాడు సభను పోలీస్ బ్యూరో సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి ల ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేయడంతో వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 9వ డివిజన్లో కూటమి నాయకులు పెరుగు శ్రీను, అమిర్ భాష, బంగారం సుబ్బయ్య, గౌరి శంకర్, బాలయ్య, గంగాధర్, కృష్ణారెడ్డి, చలపతి, కార్యకర్తలు, అభిమానులుతరలి వెళ్లారన్నారు.

## మహానాడు కాదు మహాగోడు

వేంపల్లె :మే 29:(ప్రభాత వార్త)



కడపలో తెలుగుదేశం పార్టీ నిర్వహించిన మహానాడు కాదు మహాగోడు, సుత్తినా నాడని పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ తులసి రెడ్డి అన్నారు. గురువారం వేంపల్లి లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మహానాడు సభలో సుత్తి తప్ప ప్రజల సమస్యలపై, హామీలపై చర్చించలేదన్నారు. మహానాడు ను డబ్బా నాడుగా పెట్టి ఉంటే చాలా బాగుండేది అన్నారు. అధికార దుర్వినియోగం పరాకాష్టకు చేరిందన్నారు. టిడిపి పేదల పార్టీ కాదు, కోటీశ్వరుల పార్టీ అని తెలిసి పోయిందని చెప్పారు.టిడిపి అంటే తెలుగు దేశం పార్టీ కాదు తెలుగు దోపిడీ పార్టీ అన్నారు. ఎన్టీఆర్ నిర్వహించే మహానాడుకు ప్రస్తుత మహానాడుకు నక్కకు, నాగలోకానికి ఉన్నంత తేడా ఉందన్నారు. సూపర్ సిక్స్ హామీలు సూపర్ గా ఫ్లాప్ అయ్యాయని తెలిపారు. పిల్లిని మార్జాలం, కుక్కను శునకం అన్నట్లు సూపర్ సిక్స్ ను ఆరు శాసనాలు అని పేరు మార్చి పెట్టారని ఎద్దేవా చేశారు. మహానాడులో కార్యకర్తే అధినేత అని మొదటి శాసనమని ఒక ప్రక్క చెప్పుతుండగా మరో వైపు కడప ఎన్ టి ఆర్ సర్కిల్ లో చిప్పగిరి మీనాక్షి అనబడే టిడిపి దళిత మహిళా కార్యకర్త పార్టీ కార్యకర్తలను పట్టించుకోవడం లేదని నిరసనగా సెల్ టవర్ ఎక్కిందని చెప్పారు. ఆరు శాసనాలు రాబోవు రోజుల్లో టిడిపికి మరణ శాసనాలు కావడం తథ్యమని చెప్పారు.

## వైఎస్ఆర్ ఘాట్‌కు నివాళులర్పించిన షర్మిలా

వేంపల్లె :మే 29:(ప్రభాత వార్త)



మండలంలోని ఇడుపులపాయ వ్యవసాయ క్షేత్రంలో ఉన్న వైఎస్ఆర్ సమాధికి కాంగ్రెస్ పిసిసి ఛీఫ్ షర్మిలా రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. గురువారం పులివెందుల పర్యటనకు విచ్చేసిన పిసిసి ఛీఫ్ షర్మిలా రెడ్డి వేంపల్లె మండలంలోని ఇడుపులపాయ వ్యవసాయ క్షేత్రానికి విచ్చేశారు. అనంతరం ఇడుపులపాయ వ్యవసాయ క్షేత్రంలో ఉన్న వైఎస్ఆర్ సమాధి వద్దకు కాంగ్రెస్ నాయకులతో కలిసి పిసిసి ఛీఫ్ షర్మిలా రెడ్డి వెళ్లారు. అనంతరం వైఎస్ఆర్ సమాధికి పుష్ప గుచ్ఛం పెట్టి ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. అనంతరం అక్కడే ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి కూడ పూలమాలలు వేశారు. అనంతరం కాంగ్రెస్ నాయకులతో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కాంగ్రెస్ నాయకులు పని చేయాలని కోరారు. కాంగ్రెస్ పాలనలో వైఎస్ఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు. షర్మిలా రెడ్డి వెంట జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి, ప్రొద్దుటూరు కాంగ్రెస్ సమన్వయ కర్త ఇర్ఫాన్ బాషా, పులివెందుల సమన్వయ కర్త ధృవకుమార్ రెడ్డీ, వేంపల్లె మండల అధ్యక్షుడు రామకృష్ణ, రామాంజనేయరెడ్డి, బాలం సుబ్బరాయుడుతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ రాజారెడ్డి జయంతి వేడుకలు

వేంపల్లె :మే29:(ప్రభాత వార్త)



దివంగత ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి తండ్రినైనా వైఎస్ రాజారెడ్డి శత జయంతి వేడుకలను వేంపల్లెలో వైసీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. గురువారం వైఎస్ రాజారెడ్డి శత జయంతిని పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో జడ్పిటిసి రవి కుమార్ రెడ్డి, మండల కన్వీనర్ చంద్ర ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం స్థానిక రాజీవ్ కాలనీలో ఉన్న అమ్మ అనాథ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అన్నదానం చేశారు. గతంలో వైఎస్ రాజారెడ్డి పలు సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో చక్రాయపేట జడ్పిటిసి శివప్రసాద్ రెడ్డి, వైసిపి మండల ఉపాధ్యక్షులు మునీర్, రవి శంకర్ గౌడ్, వైసిపి యువ నాయకులు సింగారెడ్డి రోహన్ నాగిరెడ్డి, వైసీపీ నాయకులు బి.ఎస్ షక్షావలి, కటిక చంద్రశేఖర్, కమతం రాజా, భారతి, సల్మా, అసానయ్య, బ్రహ్మయ్య, నరసింహ గౌడ్, మునేష్, బాబా షరీఫ్ మటన్ బాబా, షామీర్ బాష, ముత్యాల రమేష్, కటిక నాగేంద్ర బ్రహ్మయ్య తో పాటు పలువురు వైసీపీ నేతలు పాల్గొన్నారు.

## బాలుడు ఆధ్వర్యంలో మానాడుకు



ప్రొద్దుటూరు అర్బన్, మే 29 ప్రభాత వార్త :

మున్సిపల్ పరిధిలోని 37 వ వార్డులో మాజీ కౌన్సిలర్ వద్ది బాలుడు ఆధ్వర్యంలో గురువారం మహానాడుకు భారీ ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వద్ది బాలుడు మాట్లాడుతూ పెద్దాయన నంద్యాల వరదరాజు రెడ్డి, కొండారెడ్డిల సహాయ సహకారాలతో ఎంతో ప్రతిష్టాత్మకంగా మొట్టమొదటిసారిగా కడప జిల్లాలో జరుగుతున్న మహానాడుకు సమరోత్సహంతో తమ వార్డులోని టిడిపి నాయకులు ప్రజలు కార్యకర్తలతో తరలి వెళుతున్నామని అన్నారు. కడప జిల్లాలో మహానాడు ఏర్పాటుచేసిన ముఖ్యమంత్రికి నారా లోకేష్ కి టిడిపి ప్రముఖులకు తాము ఎంతో రుణపడి ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మహిళా నాయకురాలు భోగ శివ కళ్యాణి, కురుకూటి ఆంజనేయులు, టిడిపి కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## పిటిఐల సమస్యలపై మహానాడు ఇన్చార్జి,మంత్రికి వినతి

సిద్దవటం మే 29 ప్రభాతవార్త :

సమగ్ర శిక్షా కింద ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న పార్ట్ టైం చిత్రకళా ఉపాధ్యాయులు వారి సమస్యలను కడప మహానాడు ఇన్చార్జి పూలపర్తి నాని, రాష్ట్రా నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డికి విన్నవించారు. కడపలోని మహానాడు వేదిక ఎదుట పార్ట్ టైం చిత్రకళా ఉపాధ్యాయులు చిత్రీకరించిన మహానాడు 2025 లోగోను గురువారం పూలపర్తి నాని,నిమ్మల రామానాయుడు, రాంభూపాల్ రెడ్డి తిలకించి వారిని ప్రశంసించారు. ఈ సందర్భంగా పార్ట్ టైం చిత్రకళా ఉపాధ్యాయులు తమ సమస్యలను వారికి వివరించారు.పార్ట్ టైం పదాన్ని తొలగించి ఒకేషనల్ ఉపాధ్యాయులుగా మార్చాలని,మినిమం టైం స్కేలు, ఉద్యోగ విరమణ వయస్సు 62 ఏళ్లకు పెంచేందుకు కృషి చేయాలని కోరారు. సమస్యలను విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని మహానాడు ఇన్చార్జి హామీ ఇచ్చినట్లు పార్ట్ టైం ఉపాధ్యాయుల సంఘం నాయకులు హాజీ మలంగ్,బద్వేలు చిన్న వెంకట సుబ్బయ్య,ఓబన్న, ఐసయ్య,చంద్రశేఖర్ తెలిపారు.సభ్యులు గురవయ్య, సుబ్రహ్మణ్యం, చిన్న, గురుబాబు, ప్రభాకర్, రామతీర్థం, వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.



# కడప మహానాడు విజయవంతం..

కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి..



కడప కార్పొరేషన్, మే 29 ప్రభాతవార్త:

ఆహ్లాదకరమైన వాతావరణంలో దేవుడి దయతో జనసంద్రమైన కడప మహానాడు విజయవంతమైందని కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి రెడ్డి అన్నారు. తెలుగువాడి ఆత్మగౌరవ అగ్నిజ్వాలను నాటి ఢిల్లీ పాలకులకు తెలియజేయడం కోసం పుట్టిన పార్టీయే తెదేపా అని ఆమె తెలిపింది. బడుగు బల హీన వర్గాల వారి అభ్యున్నతికి, రాజకీయ స్వాతంత్ర్యం కోసమే ఈ పార్టీ పుట్టిందన్నారు. గురువారం కడప మహానాడులో సభా వేదిక నుంచి మాధవి రెడ్డి మాట్లాడుతూ 43 ఏళ్ల తెదేపా చరిత్రలో తొలిసారిగా కడపలో మహానాడు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. టిడిపికి క్రమశిక్షణ, నిబద్ధత కలిగిన కార్యకర్తలే వెన్నెముక అని తెలిపారు. రాష్ట్రంలో మొట్టమొదటిసారి వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పెన్షన్లు ఇచ్చిన మహానాయకుడు ఎన్టీఆర్ అయితే.. వాటిని రూ. 4 వేల నుంచి రూ.15 వేల వరకు పెంచిన ఘనత నారా చంద్రబాబునాయుడిదని చెప్పారు. రాయలసీమ కోసం ఎన్టీఆర్ తెలుగు గంగ ప్రాజెక్టును నిర్మిస్తే.. ఎస్ఆర్బీసీ, హెచ్ఎన్ఎస్, సీఎన్ఎస్ఎస్, కేసీ కెనాలను సీఎం చంద్రబాబు నాయుడు చేశారన్నారు. లక్షలాది మంది రాయలసీమ ప్రజల దాహార్తిని తీరుస్తున్నారు. ఎన్టీఆర్ ఆశయాలను, సిద్ధాంతాలను కొనసాగిస్తూనే.. పరిపాలన సంక్షేమం, అభివృద్ధిలో పలు సంస్కరణలను తీసుకొచ్చారని కొనియాడారు. క్రమశిక్షణ, పట్టుదల, అకుంఠిత దీక్ష, నేర్పు, ఓర్పు కలిగిన విజనరీ నాయకుడిగా చంద్రబాబును యావత్ ప్రపంచం కీర్తిస్తోంది. మనకు కేవలం నదులపై ఆనకట్టలు కనిపిస్తే.. చంద్రబాబుకు మాత్రం నదుల అనుసంధానం గుర్తొస్తుంది. దానికి కార్యరూపమే పట్టిసీమ ఎత్తిపోతల పథకం. పోలవరాన్ని పూర్తి చేసి.. కృష్ణా జలాలను బనకచర్ల రిజర్వాయర్ వరకు తీసుకొస్తే.. రాయలసీమ అభివృద్ధిని ఆపే శక్తి ఎవరికీ ఉండదని మాధవి రెడ్డి అన్నారు.

## మహానాడులో ప్రజలను మాయ చేశారు

మదనపల్లి మే 29 ప్రభాతవార్త



తెలుగు దేశం పార్టీ మహానాడులో ప్రజలను మాయ చేసిందని కాంగ్రెస్ మైనార్టీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్‌కే భాష ఆరోపించారు. గురువారం తన కార్యాలయంలో మాట్లాడుతూ మహానాడు వేదికగా ఏడాదిలో ప్రభుత్వం సాధించిన విజయాలను చెప్పుకోలేని పరిస్థితిలో నాయకత్వం ఉందన్నారు. కడప జిల్లాలో మహానాడు ఏర్పాటు చేసి కేవలం ప్రతిపక్ష పార్టీని విమర్శించడానికే నాయకులు వేదికను పంచుకొన్నారని, దీని వలన రాష్ట్ర ప్రజానీకానికి జరిగిన ప్రయోజనం ఏమి లేదన్నారు. ప్రతిపక్షం పైన నిప్పులు చెరుగుతూ ఎవరిని వదలి పెట్టబోమని హెచ్చరించడం, ప్రతి పక్షం అందరి పేర్లు బుక్కులో రాసుకోండి వడ్డీతో సహా చెల్లిస్తామని పేర్కొనడం చూస్తుంటే ప్రజల అభివృద్ధి, సంక్షేమం గాలికి వదిలేశారన్నారు. అంతే కాకుండా సూపర్ సిక్స్ హామీలు అమలు తో పాటు సీమలో సస్య శ్యామలం చేయడానికి సాగునీటి ప్రాజెక్టులు పురోగతి పైన ప్రభుత్వ వైఖరి వెల్లడించాలన్నారు. మైనార్టీల అభివృద్ధి గురించి ఏమి చేయబోతున్నారో స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## అక్రమంగా నిర్మించిన షెడ్లపై చర్యలు తీసుకోవాలి

మదనపల్లి మే 29 ప్రభాతవార్త



కమిషనర్ కు ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

మున్సిపాలిటీ పరిధిలోని వారపుసంతలో అక్రమంగా నిర్మించిన షెడ్లు, గోడౌన్లను తొలగించాలని బివైఎస్ రాష్ట్ర అధ్యక్షులు పునీత్ మున్సిపల్ కమిషనర్‌కు గురువారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బివైఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పునీత్ మాట్లాడుతూ ప్రభుత్వం చుట్టుపక్క గ్రామీణ రైతులు వారు సాగు చేసిన పంటలను, కూరగాయలను, వివిధ ఆహార వస్తువులను, రైతులకు సంబంధించిన పనిముట్లను అమ్ముకుని రైతుకు ఉపయోగపడే వ్యాపార కేంద్రాలుగా ఉండాలనే ముఖ్య ఉద్దేశంతో ప్రభుత్వం ప్రభుత్వ స్థలాలను కేటాయించి, రైతులకు ఎక్కువ భారం కాకుండా కేవలం గేటు మాత్రమే వసూలు చేయిస్తూ వారపు సంతలను నిర్వహించడం జరుగుతుందని, మున్సిపాలిటీ స్థలంలో వారపు సంతలో ఎలాంటి పర్మినెంట్ నిర్మాణాలు గానీ, గోదాములుగాని నిర్మించరాదని నియమ నిబంధన కలిగి ఉందని, కానీ కొంతమంది వ్యాపారస్తులు, దళారులు సొంతంగా షెడ్లను, గోదానులను నిర్మించడమే కాకుండా, వాటికి విద్యుత్ మీటర్ కనెక్షన్లు కూడా తీసుకుని వ్యాపారాలు నిర్వహించడమే కాకుండా, బాడుగులకు ఇచ్చి సొమ్ము చేసుకుంటూ మునిసిపల్ ఆదాయాన్ని దోచుకోవడం బాధాకరమన్నారు. ఇంత జరుగుతున్న మున్సిపల్ అధికారులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి సంత స్థలాన్ని సందర్శించి, అక్కడ అక్రమంగా నిర్మించిన షెడ్లు గోడౌన్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బహుజన నాయకులు శ్రీనివాసులు, హరికృష్ణ, జిలాని, శ్రీనివాసులు, శశి కుమార్, వినయ్, నితీష్, బ్రహ్మ, నిజాం భాష, బాలకృష్ణ, శశి, గౌతమ్, రాజేష్, దేవేష్ తదితరులు పాల్గొన్నారు.

## దేశ సమైక్యతను సమగ్రతను కాపాడుకోవాలి

మదనపల్లి మే 29 ప్రభాతవార్త

కుల, మతాలకు అతీతంగా ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నిలిచిన ప్రజల ఐక్యతా స్ఫూర్తిని రానున్న కాలంలోనూ కొనసాగించాలని, దేశంలో ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా వ్యతిరేకించాల్సిందేనని సిపిఎం అన్నమయ్య జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు పిలుపునిచ్చారు. పహల్గాం దాడి, అనంతరం పాక్‌పై యుద్ధం, అమెరికా ఆధిపత్య ధోరణికి వ్యతిరేకంగా సిపిఎం ఆధ్వర్యంలో గురువారం మదనపల్లిలో సమైక్యతా యాత్ర పేరుతో కరపత్రాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక రింగ్ రోడ్డు సెంటర్ నుండి నీరుగట్టువారిపల్లి, రామారావు కాలనీ మీదుగా అంబేద్కర్ విగ్రహం వరకూ కరపత్రాల పంపిణీ నిర్వహించగా సిపిఎం, ఇతర ప్రజా సంఘాల శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నాయి. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ పహల్గాం ఉగ్రవాదుల నుండి పర్యాటకుల్ని రక్షించటంలో కాశ్మీర్ ప్రజలు మతాలకు అతీతంగా ఉన్నారన్నారు. అయితే ఈ దాడిని అడ్డుపెట్టుకొని దేశంలోని కొన్ని శక్తులు ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టించే యత్నం చేస్తున్నాయన్నారు. అమెరికా తన అధిపత్యం కోసమే పాక్‌పై భారత్ యుద్ధంలో జోక్యం చేసుకుందని, అమెరికాకు మోడీ లొంగిపోవటం సరి కాదని విమర్శించారు. భారతదేశంపై ఇతర దేశాల పెత్తనం దేశ సార్వభౌమత్వానికి ప్రమాదం అన్నారు. పహల్గాం దాడి తర్వాత బిజెపి మంత్రులు ఒక మతాన్ని లక్ష్యంగా చేసుకొని దాడి చేసే యత్నం చేశారన్నారు. కల్నల్ సోఫియా ఖురేషిని ఉగ్రవాదుల సోదరి అని అభివర్ణించటం తీవ్ర అభ్యంతరకరమని, అయినా ఆయా మంత్రులపై బిజెపి చర్యలు తీసుకోలేదని, సోఫియా ఖురేషిపై అనుచిత వ్యాఖ్యలు చేయటం కూడా ఉగ్రవాదమేనని విమర్శించారు. బిజెపి ఇటీవల చేసిన తిరంగ్ యాత్ర దేశ సమైక్యతను సూచించే విధంగా కాకుండా, దేశంలో ప్రజల మధ్య విద్వేషాలు పెంచే విధంగా ఉందన్నారు. కాశ్మీరీ ముస్లిములు మమ్మల్ని కాపాడారు అని బాధితులు చెప్పడాన్ని గుర్తు చేశారు. దేశంలో హిందువులు, ముస్లిములు, సిక్కులు ఇతర అన్ని మతాలు ఐక్యంగా ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నిలిచారన్నారు. బిజెపి అటువంటి విధానాలు ప్రోత్సహిస్తోందన్నారు. ఉగ్రవాదానిక మతం లేదనేది పవన్ కళ్యాణ్ గుర్తించాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎస్. నరసింహ, పి. నాగరాజు, జి.రమణ, కె. చిన్నికృష్ణ, జయబాబు తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న దృశ్యం

## టిడిపి కష్టకాలంలో జెండా మోసిన వారికి

# సముచిత స్థానం కల్పించేలా కృషి చేస్తా





**ప్రొద్దుటూరు మే 29 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ ప్రొద్దుటూరు నియోజకవర్గంలో కష్టకాలంలో ఉండగా జెండా మోసిన ప్రతి కార్యకర్తకు నాయకుడికి సముచిత స్థానం కల్పించేలా కృషి చేస్తానని ప్రొద్దుటూరు నియోజకవర్గ టిడిపి మాజీ ఇంచార్జి డాక్టర్ జివి ప్రవీణ్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఎంతో ప్రతిష్టాత్మకంగా కడపలో నిర్వహిస్తున్న తెలుగుదేశం పార్టీ మహానాడు బహిరంగ సభకు తన వేలాదిమంది అనుచరులతో కడపకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ మహానాడు ఆయన జయంతి రోజు జరుపుకుంటున్న సంగతి ఆనవాయితీగా వస్తుందన్నారు అందరూ భాగంగా మొట్టమొదటిసారిగా కడప గడ్డపై తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించిన జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. స్వర్గీయ ఎన్టీఆర్ టిడిపిని స్థాపించిన సమయం బలమైనదని లోకేష్ చెప్పిన మాటలు ఆయన గుర్తు చేశారు కడపలో నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమం ఇప్పటికే రెండు రోజులు దిగ్విజయంగా పూర్తి చేస్తున్నామని తెలిపారు మూడవరోజు నిర్వహించే గొప్ప బహిరంగ సభకు రెట్టింపు ఉత్సాహంతో టిడిపి నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లేందుకు సిద్ధంగా ఉండడం సంతోషకరమన్నారు టిడిపి నాయకులు కార్యకర్తలలో గత మహానాడు కార్యక్రమాలలో కంటే కడపలో నిర్వహిస్తున్న మహానాడులో రెట్టింపు ఉత్సాహం కనిపిస్తోందని అన్నారు. ఈ బహిరంగ సభకు తన వంతుగా 500 వాహనాలలో జన సమీకరణ చేసి వేల మందితో తరలి వెళుతున్నట్లు వివరించారు. మహానాడు అనంతరం గత వైసిపి విధ్వంసం పాలనలో అన్నింటికీ తట్టుకొని తెలుగుదేశం పార్టీ జెండా మోసిన ప్రతి కార్యకర్తకు నాయకుడికి సముచితస్థానం కల్పించేలా అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానన్నారు.

## మహానాడు సభకు తరలిన వాహనాలలో తెదేపా కార్యకర్తలు, అభిమానులు







**పీలేరు , మే 29 ప్రభాతవార్త :**

కడప లో గురువారం నిర్వహిస్తున్న మహానాడు సభకు పీలేరు కలికిరి, కె.వి పల్లి, కలకడ, వాల్మీకిపురం నుంచి తెదేపా సీనియర్ నాయకులు వెంకటరమణారెడ్డి, నిజాముద్దీన్, గీతమ్మ, కంభం నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో తెదేపా శ్రేణులు వాహనాల్లో భారీగా తరలివెళ్లారు పీలేరు పట్టణం పరిసర ప్రాంతాలు నుంచి అధిక సంఖ్యలో భారీ వాహన శ్రేణి గా బయలుదేరారు. కలికిరి కెవిపల్లి కలకడ పరిసర గ్రామాల నుంచి కూడా అధిక సంఖ్యలో అధిక వాహనాలలో మహానాడు కార్యక్రమానికి బయలుదేరారు వాల్మీకిపురం పట్టణం నుంచి చింతపర్తి, గండబోయనపల్లె, తాటిగుంటపల్లె టోల్ గేటు వరకు వాహన ర్యాలీని నిర్వహించారు. మదనపల్లె తిరుపతి జాతీయరహదారి పొడువునా పసుపుజెండాలు రెపరెపలాడాయి ఈ కార్యక్రమంలో పట్టణంలోని తెదేపా నాయకులు శ్రీకాంత్ రెడ్డి, కోటపల్లి బాబు రెడ్డి, పురం రామ్మూర్తి, అమర్నాథ్ రెడ్డి, లక్ష్మీకర్, రమాదేవి, స్పోర్ట్స్ మళ్ళీ, సూరి, పట్టణంలోని తెదేపా నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.మార్కెటుకమిటీ ఛైర్మన్ కోసూరి చంద్రమోళ్ళి మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, తెదేపా నాయకులు ద్వారకనాథరెడ్డి, రాజేంద్రచారి, గాంధీపేట రమణ, శేషురెడ్డి, పీనీనారాయణ, కోసూరి రమేష్, మురళి, కేకే, జగన్నాథరెడ్డి, బొక్కసం బ్రదర్స్, మైనార్టీనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మాతంగ పీఠ నిర్మాణంతో సాంస్కృతిక, ఆధ్యాత్మిక కేంద్రంగా అన్నమయ్య జిల్లా





**లక్కిరెడ్డిపల్లి మే 29 ప్రభాతవార్త**

శ్రీ మాతంగ మహా పీఠం నిర్మాణంతో దక్షిణ భారత రాష్ట్రాల మాదిగలకు అన్నమయ్య జిల్లాలో లక్కిరెడ్డి పల్లె కేంద్రంగా మారుతుందని కేంద్ర సమాచార ప్రసార శాఖ, పార్లమెంటు వ్యవహారాల సహాయ మంత్రి డాక్టర్ శ్రీ ఎల్. మురుగన్ అన్నారు. జగద్గురు శ్రీ ఆది శంకరాచార్య శ్రీ శారదా లక్ష్మీ నృసింహ పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ స్వయంప్రకాశ సచ్చిదానంద సరస్వతి సంకల్పం మేరకు గురువారం లక్కిరెడ్డి పల్లెలోని దేవర చెరువు సమీపాన శ్రీ మాతంగ మహా పీఠ శిలా శాసన ప్రతిష్ట శాస్త్రోక్తంగా, వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మురుగన్ మాట్లాడారు. దేవర చెరువు సమీపాన శ్రీ మాతంగ పర్వత సానువుల్లో అగస్త్య మహర్షి నడిచినట్టు, సీతారామలక్ష్మణులు తిరిగినట్టు ప్రజలు విశ్వసిస్తారు. కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రాతినిధ్యంతో 108 కుండముల శ్రీ రాజ మాతంగ దేవి హోమ మహోత్సవం కూడా నిర్వహించారు. సనాతన ధర్మంలో అన్ని కులాలకు సమ ప్రాతినిధ్యం ఉందన్నారు. తొలిసారిగా మాతంగ మహా పీఠం నిర్మాణం ప్రారంభం ముదావహమన్నారు. ఇతిహాసాలు అన్ని కులాలను సమానంగా చూశాయని శ్రీ మురుగన్ తెలియచేశారు. మాతంగ స్వామి సన్యాస దీక్ష, మఠ నిర్మాణానికి భూమి పూజకు ఆశీర్వాదం తెలిపిన శ్రీశ్రీశ్రీ స్వయంప్రకాశ సచ్చిదానంద సరస్వతి మహాస్వామికి మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. రాజకీయ విశ్వాసాలకు అతీతంగా జరిగిన కార్యక్రమంలో కర్ణాటక రాష్ట్ర ఆహార, ప్రజా సరఫరాల మంత్రి శ్రీ కె హెచ్ మునియప్ప మాట్లాడుతూ, మఠాలు ప్రజలకు సంస్కారం నేర్పిస్తాయని చెప్పారు. సరైన విద్యా బోధన సన్మార్గానికి మూలమని చెబుతూ, ఏడాదిలోగా నిర్మాణం పూర్తి చేసి, వేదాలు ఉపనిషత్తులు నేర్చుకునేవారికి, నేర్పించే పండితులకు మఠంలో ఆహ్వానం పలుకుతున్నామని చెప్పారు కర్ణాటక హరిహరపుర దివ్యక్షేత్ర పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ స్వయంప్రకాశ సచ్చిదానంద సరస్వతి మహాస్వామి ఆశీర్వచనం ఇస్తూ, విశ్వ శాంతి, సామరస్యానికి భారత సంస్కృతి మూలమని చెప్పారు. ఇతర సంస్కృతులకు భిన్నంగా, భారత దేశం ఏ మార్గాన వెళ్ళినా సత్యాన్ని అనుభవించవచ్చని చెప్పారు. ఇటీవల చోటు చేసుకుంటున్న ఆర్థిక అసమానతలు, అపనమ్మకం, శోషణ ప్రవృత్తిలను భారత సంస్కృతి నుంచి పారద్రోలాలని పిలుపునిచ్చారు. శ్రీ మాతంగ మఠం అందరిదిగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రి శ్రీ దామోదర రాజ నరసింహ, గన్నవరం శ్రీ భువనేశ్వర పీఠ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ కమలానంద భారతి మహాస్వామి, బ్రహ్మంగారి మఠం శ్రీ అచలానంద ఆశ్రమం శ్రీ విరజానంద స్వామి, శ్రీ మాతంగ మహా పీఠాధిపతులు శ్రీ మాతంగానందగిరి మహాస్వామి కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు హాస్పిటల్ అభివృద్ధి కమిటీ మెంబర్ కొండూరు వెంకటరామరాజు, బిజెపి నాయకులు కృష్ణ, రాయచోటి రాస్ సుబ్బయ్య స్వామి, శివ గంగిరెడ్డి, సర్పంచ్ కాలాడి జనార్ధన్ రెడ్డి, వీహెచ్పీ నాయకులు విశ్వనాథ ఆంజనేయులు భక్తులు పాల్గొన్నారు.

## నస్రిన్‌తాజ్‌తో కలిసి మహానాడుకు



తరలి వెళుతున్న నాయకులు.

**మదనపల్లి మే 29 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ నాయకులు ఎస్ ఏ మస్తాన్, 13వ వార్డు టిడిపి ఇంచార్జ్ నశ్రీన్ తాజ్ ఆధ్వర్యంలో గురువారం కడపలో జరిగిన మహానాడుకు బహిరంగ సభకు భారీగా తరలి వెళ్లారు. పలు వాహనాల్లో టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలను ఉదయం మోతినగర్ నుండి కడపకు బయలుదేరారు. ముందుగా స్వర్గీయ నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ముఖ్యమతి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేస్తూ కడపకు బయలుదేరారు. ఈ సందర్భంగా ఎస్‌ఏ మస్తాన్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి పెద్ద పండుగ అయిన మహానాడును విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. 1992 నుండి తాను మహానాడు ఎక్కడ జరుగుతున్న హాజరై జయప్రదం చేస్తున్నట్లు పేర్కొన్నారు. కడపలో మూడు రోజులపాటు జరిగిన మహానాడు కార్యక్రమాన్ని రాయలసీమ ప్రాంత ప్రజలు దిగ్విజయం చేయడం సంతోషమన్నారు. ఎమ్మెల్యే షాజహాన్ భాష ఆధ్వర్యంలో మదనపల్లి నియోజకవర్గం నుండి భారీ స్థాయిలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేశారని కొనియాడారు.

## చలో మహానాడు గిరిజన సోదరులు..

**సుండుపల్లి, మే 29, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని మాచి రెడ్డి గారి పల్లె గ్రామం నందు తెలుగుదేశం బీసీ నాయకుడు సుద్దులయ్య ఆధ్వర్యంలో చలో మహానాడు అనే కార్యక్రమం అంగ రంగ వైభవంగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహానాడుకు పోవుటకు గిరిజన సహోదరులు మహిళలు ఆటపాటలతో గిరిజనుల సాంప్రదాయ దుస్తులు ధరించి గిరిజన నృత్యం చేస్తూ సుండుపల్లి మండల కేంద్రం నందు డీజే సాంగ్స్ పెట్టి కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగినదని, మేము ఏ రాజకీయ నాయకుల సహాయ సహకారాలు తీసుకోలేదనియు, మా సొంత ఖర్చులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మీద అభిమానంతో వెహికల్స్ బాడుగ మేమే భరించి మహానాడుకు బయలుదేరినామని తెలియజేశారు. దాదాపు 20 వెహికల్స్ ఒక డీజే నాలుగు ఆటోలు నందు మా గిరిజనుల తాండాల నుండి బయలుదేరినాయి మాకు అన్ని విధాలుగా సహకరించిన తెలుగుదేశం బీసీ నాయకుడు ఎన్నారై మాచి రెడ్డి గారి పల్లెకు చెందిన సిద్దులయ్య మాకు ఎంతో సహకరించినాడనియు, ఈ కార్యక్రమంలో ఆనంద నాయక్, రెడ్డి నాయక్, జయరాం నాయక్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కాం ట్రాక్టర్ రమణ పాల్గొన్నారు.



## టిడిపి శ్రేణులకు భోజన ప్యాకెట్లు

**రాజంపేట అర్బన్, మే 29 ప్రభాతవార్త**

ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడామైదానం నుంచి మహానాడుకు తరలి వెళ్తున్న పార్టీ శ్రేణులకు టిడిపి సీనియర్ నేత కావుటూరి మణి సోదరులు భోజన ప్యాకెట్లను అందజేశారు. కూచివారిపల్లె, ఎన్టీఆర్ కాలనీ, కొమ్మివారిపల్లి అరుంధతి కాలనీ, మిట్టమీదపల్లె ప్రాంతాలకు చెందిన దేశం కార్యకర్తలకు కావుటూరు సుబ్బరాయుడు, ఆదినారాయణ, లోకేష్ లు భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.



మహానాడు వెళ్లే వారికి భోజన ప్యాకెట్లు అందజేస్తున్న కావుటూరి సోదరులు

## వైయస్సార్‌కు నివాళులర్పించిన షర్మిల



**ప్రొద్దుటూరు మే 29 ప్రభాతవార్త**

ఇడుపులపాయలో దివంగత నేత డా వై ఎస్ రాజశేఖరరెడ్డి కి ఏపీసీసీ చీఫ్ షర్మిలారెడ్డి తో పాటు ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ఇర్ఫాన్ భాష గురువారం నివాళులు అర్పించారు. వైయస్ రాజారెడ్డి జయంతి సందర్భంగా ఇడుపులపాయ చేరుకున్న వైయస్ షర్మిలా రెడ్డి తన తండ్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఇది కూడా ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాషా పాల్గొన్నారు.

## మహానాడు జనసమీకరణలో సత్తా చాటిన ఎమ్మెల్యే షాజహాన్ భాష



**మదనపల్లి మే 29 ప్రభాతవార్త**

కడపలో గురువారం జరిగిన మహానాడు బహిరంగ సభకు జన సమీకరణ చేయడంలో మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ భాష సత్తా చాటుకున్నారు . మదనపల్లి మున్సిపాలిటీ తో పాటు రూరల్ మండలం నిమ్మనపల్లి, రామసముద్రం,మండలాల నుంచి పెద్ద ఎత్తున వాహనాల్లో మహానాడు బహిరంగ సభకు జనాలను తరలించారు. పట్టణంలోని టిప్పు సుల్తాన్ మైదానం నుంచి ఒక్కసారిగా బస్సులు, కార్లు బయలుదేరి వెళ్లాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా నియోజవర్గం నుంచి పెద్ద సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు మహానాడు బహిరంగ సభకు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో వెళ్లడం జరిగింది. గత మూడు రోజులుగా కడపలో జరిగిన మహానాడు కార్యక్రమానికి మదనపల్లి నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున తరలి వెళ్లడం జరిగింది. మహానాడు బహిరంగ సభ విజయవంతం కావడంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యేను అభినందించారు. మహానాడుకు జన సమీకరణ చేయడంలో ఎమ్మెల్యే శభాష్ అనిపించుకున్నారు. మహానాడు సభ విజయవంతం కావడంతో టీడీపీ శ్రేణులో కొత్త ఉత్సాహం నెలకుంది.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



**బద్వేలు అర్బన్, మే 29, ప్రభాతవార్త**

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి పేర్కొన్నారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు యోగాంధ్ర 2025 ప్రచారం లో భాగంగా పురపాలక కార్యాలయం వద్ద గురువారం మునిసిపల్ కమీషనర్ నరసింహారెడ్డి అధ్యక్షతన యోగ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మునిసిపల్ కమీషనర్ నరసింహ రెడ్డి మాట్లాడుతూ యోగా అనేది ఒక వ్యక్తి తన శరీరానికి, మనసుకు మరియు ఆత్మకు సంబంధించిన సమతుల్యతను సాధించడం, అంతిమంగా ఆనందం పొందడంతో పాటు శారీరక, మానసిక మరియు ఆధ్యాత్మిక శ్రేయస్సును పెంపొందించడానికి సహాయపడుతుందన్నారు. అలాగే ఒత్తిడిని తగ్గించడానికి మరియు మానసిక స్పష్టతను పెంచడానికి సహాయపడుతుందన్నారు. అనంతరం యోగ ట్రైనర్ అమరనాథ్ రెడ్డి సూచనల ప్రకారం యోగ సాధన చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కార్యాలయ సిబ్బంది మరియు సచివాలయం సిబ్బంది మరియు మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్‌తో పాటు మరో 14 మంది పై అటెంప్ట్ మర్డర్ కేసు

**పులివెందుల,మే29,ప్రభాత వార్త:**

పులివెందుల పట్టణంలో మహానాడు కోసం టీడీపీ శ్రేణులు కట్టుకున్నా తోరణాల తొలగింపు సంఘటన పలు ఆసక్తికర మలుపులు తిరుగుతున్నది. మున్సిపాలిటి ప్రథమ పౌరుడు అయిన మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ తో పాటు మరో 14 మంది పై పులివెందుల పోలీస్ అధికారులు అటెంప్ట్ మర్డర్ కేసు నమోదు చేశారు. బుధవారం ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి మీడియా సమావేశం ముగిసిన రెండు మూడు గంటలకే వైసీపీ నాయకులు పోలీస్ లు అదుపులోకి తీసుకోవడం కొసమెరుపు.విషయం తెలుసుకున్న ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి హుటా హుటిన స్టేషన్ కి వెళ్లి అదుపులోకి తీసుకోవడం పై డిఎస్పీని మరియు సిఐలను ఆరా తీయగా టీడీపీ తోరణాలను, జెండాలను పీకడంతో పాటు కాళ్లతో తొక్కడం జరిగిందని వచ్చిన పిర్యాదు మేరకు అరెస్ట్ చేశాము అని విచారణ చేస్తున్నాం అని తరువాతే ఏమి కేసు అనేది చెబుతాం అని ఇప్పుడు చెప్పలేము విచారణ జరుగుతోందని చెప్పడంతో చేసేది ఏమి లేక ఎంపీ ఇంటికి వెళ్లారు. అయితే గురువారం ఉదయం చూస్తే కథ అంత సినీ పక్కీలో మారింది. అదుపులోకి తీసుకున్న వారిని రాత్రికి రాత్రి వేముల స్టేషన్ కు తరలించడం అక్కడ మీడియాతో పాటు ఎవరని స్టేషన్ లోకి అనుమతి నిరాకరించారు. ఆక్కడ నుంచి కడప డిటిసికి, కమలాపురం, వీరపునాయునిపల్లి , వేంపల్లి, తిరిగి వేముల స్టేషన్ కు తరలించి నట్టు సమాచారం అయితే కేసు నమోదు అయిన సెక్షన్లు బయటికి రావడం చూసి అందులో ఉన్న 307 అటెంప్ట్ మర్డర్ సెక్షన్ చూసి అందరూ అవాక్కయ్యారు. టీడీపీ నాయకులు ఇచ్చిన పిర్యాదు మేరకు పోలీసులు 15 మంది వైసీపీ శ్రేణులపైన మరియు మరి కొంత మంది మీద కేసు నమోదు చేసి అందులో 13 మందిని అదుపులోకి తీసుకున్నారు. అదుపులోకి తీసుకున్న వారిలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్,వైస్ ఛైర్మన్ హాఫీజ్ , కౌన్సిలర్లు పార్నపల్లి కిషోర్,మల్లిఖార్జున,హాల్ గంగాధర్ రెడ్డి, ఓతూరు రసూల్ ,ఖాదర్ భాష,షేక్ మస్తాన్ వల్లి ,రాజేష్,కో ఆప్షన్ నెంబర్ చంద్రమోళి, పెనుకొండ తరుణ్, వేంకటపతి, చలపతి ఉన్నారు. మరో ఇద్దరు ఎంపీ పిఎ రాఘవ రెడ్డి, అంభకపల్లి కృష్ణపాటి గంగిరెడ్డి లను అరెస్ట్ చేయవలసి ఉంది. వైసీపీ శ్రేణులను అదుపులోకి తీసుకుని 24 గంటలు ముగిసి నా ఎఫ్ఐఆర్ బయటకు పెట్టకపోవడం , 307 సెక్షన్ నమోదు చేయడం జరిగిందని బయటకు రావడంతో టీడీపీ శ్రేణులు ఏమని పిర్యాదు చేశారో తెలియకపోవడం పలు అనుమానాలకు వ్యక్తం అవుతుంది. ఎంపీ డిఎస్పీనీ ఆడిగిన సమయంలో మీడియా సమక్షంలోనే తోరణాలు తొలగించి జెండాలను తొక్కి వేశారు అని ఫిర్యాదు రావడంతోనే అదుపులోకి తీసుకున్నామని చెప్పడం జరిగింది. మరి ఉదయానికి అటెంప్ట్ మర్డర్ కేసు నమోదు చేయడంపై పలువురిని ఆశ్చర్యానికి గురిచేస్తోంది. పులివెందుల పోలీస్ స్టేషన్ అధికారులు వైసీపీ లాయర్ కి మస్కా కొట్టినట్టు సమాచారం. జెండాలు పీకి వేశారని టీడీపీ వారు కేసు పెట్టారు అని స్టేషన్ బెయిల్ ఇస్తాం సంతకం పెట్టీ పొమ్మని చెప్పినట్టు అందుకు వైసీపీ లాయర్ వైసీపీ నాయకులను అందరిని స్టేషన్ కి పిలిపించగా అందరూ వచ్చాక అందరిని అదుపులోకి తీసుకుని విచారణ చేయాలి తరువాత ఏ సెక్షన్ లు వస్తాయో దాని ప్రకారం కేసు నమోదు చేస్తామని చెప్పినట్టు దీనితో వైసీపీ లాయర్‌తో పాటు వైసీపీ శ్రేణులు ఖంగు తిన్నారు. అనంతరం మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచడానికి తీసుకెళ్ళారు. మెజిస్ట్రేట్ 14 రోజుల పాటు రిమాండ్ విధించే అవకాశాలు ఉన్నాయి.

## ఆర్టికల్-142 ను హైకోర్టులకు వర్తించలేము

### (సుప్రీం కోర్టు స్పష్టీకరణ)

**బద్వేలు లీగల్, మే 29 ప్రభాతవార్త :**

కోర్టు ముందు పెండింగ్‌లో వున్న ఏదైనా కేసు విషయంలో పూర్తి న్యాయం చేయడానికి అవసరమైన ఏదైనా డిక్రీని లేదా ఆదేశాన్ని జారీ చేయడానికి ఆర్టికల్-142 ను సుప్రీం కోర్టు అనుమతిస్తుంది. మొదట అసాధారణ పరిష్కారంగా భావించబడిన ఈ ఆర్టికల్ చట్టాలు నిశ్శబ్ధంగా వున్నా లేదా న్యాయం తిరస్కరింపబడే సందర్భాలలో ఉపశమనం కలిగించడానికి ఉద్దేశింపబడింది. ఇటీవల కాలంలో పరిపాలనా విభాగాలలో దీనిని ఉపయోగించడం కూడా జరుగుతున్నది. వివరాలలోకి వెళితే... పూర్తి న్యాయం చేయడానికి రాజ్యాంగంలోని 142వ అధికరణ క్రింద సుప్రీం కోర్టుకు ఉన్నటువంటి అధికారాలను హైకోర్టులకు కల్పిస్తూ ఏదైనా ఉత్తర్వును జారీ చేయాలని కోరుతూ దాఖలైన పిటీషన్‌ను సుప్రీం కోర్టు తే.22-4-2025 దీన కొట్టివేసింది. పిటీషన్‌లో చేసిన ప్రేయర్ సరైనది కాదని, 142వ అధికరణ క్రింద సుప్రీం కోర్టుకు మాత్రమే సంపూర్ణ అధికారం ఇవ్వబడిందని, హైకోర్టులకు కాదని జస్టిస్ అభయ్ ఎస్. ఓక జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌లతో కూడిన ధర్మాసనం అభిప్రాయపడింది. విచారణ సందర్భంగా జస్టిస్ ఓకా స్వయంగా హాజరైన పిటీషనర్ పంకజ్ కె.ఫడ్నిస్‌తో మాట్లాడుతూ ఆర్టికల్-142 క్రింద హైకోర్టుకు ఈ అధికారాన్ని తాము ఇవ్వాలన్నది మీ ప్రేయర్, రాజ్యాంగాన్ని సవరించకుండా అది సాధ్యమేనా? రాజ్యాంగంలోని కొంత భాగాన్ని మేము కొట్టివేయవచ్చు, కానీ రాజ్యాంగాన్ని సవరించలేము, ఈ ప్రార్థనను మంజూరు చేయలేము అన్నారు. రాజ్యాంగ ధర్మాసనం ఈ సమస్యను నిర్ణయించగలదని పిటీషనరు వాదించగా రాజ్యాంగ ధర్మాసనం రాజ్యాంగాన్ని సవరించలేదని జస్టిస్ ఓకా స్పందించారు. “నేను దీని కొరకు ఎక్కడికి వెళ్ళాలి?” అని పిటీషనర్ అడుగగా జస్టిస్ ఓకా మీరు పార్లమెంటుకు వెళ్ళండి, మేము రాజ్యాంగాన్ని సవరించలేము అని జవాబు ఇచ్చారు. ఆర్టికల్-226 ను ఆర్టికల్-142 కి సమానమైనదిగా అర్థం చేసుకోవడం ప్రత్యామ్నాయం అని కూడా పిటీషనర్ వాదించారు. కానీ జస్టిస్ ఓకా ఈ వాదనను కూడా తిరస్కరించారు. అమికస్ క్యూరీని నియమించాలన్న పిటీషనర్ అభ్యర్థనను ధర్మాసనం తిరస్కరిస్తూ రాజ్యాంగంలోని ఆర్టికల్-142 ప్రకారం తాను దాఖలు చేసిన రిట్ పిటీషన్‌ను పరిగణన లోనికి తీసుకోవాలని హైకోర్టును ఆదేశించాలన్న పిటీషనర్ అభ్యర్థనను కూడా కోర్టు తిరస్కరిస్తూ ఆర్టికల్-226 క్రింద దాఖలు చేసిన పిటీషన్‌ను విచారించే సందర్భంగా ఆర్టికల్-142 క్రింద సుప్రీం కోర్టు అధికారాన్ని వినియోగించడానికి హైకోర్టును అనుమతించలేమని కోర్టు స్పష్టం చేసింది. పిటీషనర్ చేసిన ప్రార్థనలో ఎటువంటి అర్హత లేదని అమికస్ క్యూరీని నియమించడం లేదా కేసును రాజ్యాంగ బెంచ్‌కి సూచించడం అనే ప్రశ్నే లేదని కోర్టు తీర్పునిచ్చి ఈ పిటీషన్‌ను కొట్టివేసింది. (కేసు నెం: డబ్ల్యుపి(సి) నెం.395/2025 అభినవ్ భారత్ కాంగ్రెస్ ఎదిరి యూనియన్ ఆఫ్ ఇండియా మరియు ఇతరులు)

## బద్వేలు రితేష్ రెడ్డి ఆధ్వర్యంలో మహనాడుకు

### 30 వేలమందికి భోజన వసతి ఏర్పాటు

### 7 మండలాల నుంచి తరలివెళ్లిన నాయకులు, కార్యకర్తలు

**బద్వేలు, మే 29, ప్రభాతవార్త :**

కడపగడపలో మొదటిసారిగా తెలుగుదేశం పార్టీ ఏర్పాటు చేసిన మహానాడు భారీ బహిరంగ సభకు బద్వేలులోని 7 మండలాల నుంచి నా యకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, టీడీపీ నియోజకవర్గ సమన్వయకర్త రితేష్ రెడ్డిల ఆధ్వర్యంలో వేలాది మంది మహానాడుకు తరలి వెళ్లారు. మూడు రోజులపాటు కడపలో నిర్వహించిన మహనాడుకు నాయకులతో పాటు కార్యకర్తలు తరలివెళ్లారు. టీడీపీ నాయకులు రితేష్ రెడ్డి 7మండలాల కార్యకర్తలతో వ మహానాడుపై చర్చించారు. మండలంలోని ప్రతి గ్రామం నుంచి కార్యకర్తలు తరలివచ్చేందుకు నాయకులు దృష్టిపెట్టాలని రితేష్ రెడ్డి వారికి సూచించారు. ఈక్రమంలో వారి ఆదే శాల ప్రకారం నాయకులు, టీడీపీ నాయకులను సన్నద్ధం చేసి మహనాడు తరలివెళ్లేందుకు రితేష్ రెడ్డి పంపిన వాహనాలలో తరలివెళ్లారు. 7 మండలాలలోని దాదాపు 30 వేల మంది నాయకులు, కార్యకర్తలు వెళ్లేందుకు రితేష్ రెడ్డి ఏర్పాట్లు చేస్తూ ప్రతి మండలానికి 5నుంచి 10 మంది నాయకులను పర్యవేక్షణగా నియమించారు. అలాగే ప్రకాశం, నెల్లూరు జిల్లాల నుంచి వచ్చిన నాయకులకు రితేష్రెడ్డి ఆధ్వర్యంలో ఆర్‌ఆర్ కన్వెన్షన్ హాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. దీంతో పెద్ద ఎత్తున కార్యకర్తలు బద్వేలు నుంచి తరలివెళ్లగా బద్వేలు, గోపవరం మండలాలలోని ప్రజలను తరలించేందుకు టీడీపీ నాయకులు మణ్యం సుధాకర్ రెడ్డి, కాంట్రాక్టర్ మేరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, ఎల్ ఎస్ పీ డ్యాం చైర్మన్ ఈగ వెంకటరమణారెడ్డి, టీడీపీ పట్టణ అధ్యక్షులు వెంగళరెడ్డి, మాజీ టీడీపీ అధ్యక్షులు గంగసాని వేణుగోపాల్ రెడ్డి, కోనసముద్రం కాంట్రాక్టర్ పోకల మల్లేశ్వర్రెడ్డి, చెముడూరు కాంట్రాక్టర్ ఈగ సుబ్బారెడ్డి, మరో కాంట్రాక్టర్ ఈగ సుమన్ రెడ్డి లు ప్రత్యేక దృష్టిపెట్టి వాహనాలను కార్యకర్తలు దగ్గర ఉండి పర్యవేక్షించారు. బద్వేలు నుంచి భారీ ఎత్తున వెళ్లడంతో ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ దృష్టికి వెళ్లడంతో విజయమ్మ, రితేష్ రెడ్డిలను ముఖ్యమంత్రి అభినం దించినట్లు సమాచారం. ఈ మహనాడు విజయవంతం కావడంతో విజయమ్మ రితేష్ రెడ్డి లు నాయకులు, కార్యకర్తలకు అభినందనలు తెలిపారు.







రిపోర్టర్స్ కావలెను

తెలుగు దిన పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న వార్త దిన పత్రిక నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

అన్నమయ్య జిల్లా

నందలూరు, ఓబులవారిపల్లె, రైల్వేకోడూరు రాయచోటి అర్బన్

కడప జిల్లా

కడప క్రైం, సికెదిన్నె, మైదుకూరు రూరల్ మైలవరం, పులివెందుల అర్బన్, బద్వేలు రూరల్. గోపవరం, పులివెందుల రూరల్

ఇంటర్వ్యూ తేదిలు : 26.05.2025 నుండి 31.05.2025 వరకు మీ పూర్తి బయోడేటాతో ఈ క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

వార్త కార్యాలయం, డోర్ నెం. 1-2237, హౌసింగ్ బోర్డు కాలని, విశ్వేశ్వరయ్య సర్కిల్ దగ్గర, రైల్వేస్టేషన్ రోడ్డు, కడప.

సెల్ నెం. 9848787289, 8919566086